ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 25, ఏప్రిల్ 2025 16 పేజీలు





## గణనీయంగా పెరిగిన శ్రీరామనవమి ఆదాయం

-రామయ్య ఆదాయం రూ.2.69కోట్లు
-వివరాలు వెల్లడించిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి

2వ పేజీలో...





## సీతమ్మ సాగర్‌పై.. 53 కోట్ల జరిమానా

- ఈ నిధితో ఎకోబ్యాలెన్సింగ్ పునరుద్ధరించాలి
- అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన ఫలితం
- అటవీభూమి మళ్ళింపునకు దరఖాస్తు చేయాలని సూచన
- అంటే నేటిదాకా ఈ ప్రక్రియే జరగలేదా
- కట్టడాలు ఆపమన్నాక కూడా ఉల్లంఘన

- పర్యావరణ మంత్రిత్వశాఖ సభ్యుల ప్రతిపాదన
- ఎన్‌జిటి ఉత్తర్వుల నేపథ్యంలో ఆసక్తికర పరిణామం
- తక్షణం చెల్లించాలని ఆదేశం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** పర్యావరణ అనుమతులేవీ లేకుండానే "సీతమ్మసాగర్ బహుళార్ధక సాధక" ప్రాజెక్ట్ పనులు మొదలెట్టి.,ప్రకృతికి-జీవులకు మధ్యనుండే సహజసిద్ధ ఆరోగ్యకర వాతావరణానికి (ఎకొలాజికల్ ఎఫెక్ట్స్) విఘాతం కలిగించినందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు రూ.53.41 కోట్ల నష్టపరిహారాన్ని చెల్లించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఓ ప్రముఖ జాతీయ దినపత్రిక ఈ తాజా విషయాన్ని వెల్లడించడంతో., సీతారామాలిఫ్ట్-సీతమ్మసాగర్ ల ప్రగతికి అవరోధాలు రాను రానూ పెరుగుతున్నాయి తప్ప, మంచిరోజులు కనుచూపులో కనిపించే పరిస్థితి లేదనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇప్పటిదాకా అసలేవిధమైన అనుమతులూ తీసుకోకుండానే ఈరెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను గత బిఆర్ఎస్ సర్కార్ మొదలెట్టేసిందని, సాక్షాత్తూ ప్రస్తుత ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ బహిరంగంగానే ఈమధ్య పత్రికల్లో ప్రకటించిన విషయం గుర్తుండే ఉంటుంది. రోజురోజుకూ సమస్యలు అనేకం బయటపడుతున్నాయి.

16 లో..



## ఫీజుల దోపిడీ

**ఖమ్మం ప్రభాతవార్త :** విద్యను వ్యాపారంగా మార్చేశారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా ఫీజుల దందాకు పాల్పడుతున్నారు. నాణ్యమైన విద్యను అందించాల్సిన కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు డబ్బు వసూళ్లలో పోటీతత్వాన్ని అలవర్చుకొని కొందరు కేటుగాళ్లు వసూళ్లపర్వానికి తెగబడ్డారు.ఖమ్మం కేంద్రంగా కొంతమంది విద్యను వ్యాపారంగా మలుచుకొని ఏడాదికి రూ.500కోట్ల వ్యాపార లావాదేవిలకు పాల్పడుతున్నారు.

2 లో..

- ఏడాదికి రూ.500కోట్లు కొల్లగొడుతున్న కేటుగాళ్లు
- వ్యవస్థలను మ్యానేజ్ చేస్తున్నారు
- డబ్బు వసూళ్లలో పోటీతత్వం
- నిబంధనలను గాలికి వదిలేశారు

### ఖమ్మం కేంద్రంగా "విద్యా వ్యాపారం"

#### గాడి తప్పిన విద్యావ్యవస్థ

గతంలో వేసవికాలం వచ్చిదంటే విద్యార్ధులకు సెలవులు ప్రకటించేవారు ఇది గతం. నేడు కొత్త సంస్కృతిని తెరపైకి తీసుకువచ్చి ఎవరు ముందు విద్యాసంస్థలో చేరితే వారికే సీటు అంటు విద్యార్ధుల మద్య పోటితత్వాన్ని చూపి ర్యాంకుల పేరుతో మార్పుల మాటున పేరుతో లక్షలకు లక్షలు ఫీజులు వసూళ్లకు పాల్పడుతూ నిర్భంద విద్యను అంటగడుతున్నారు. రిజల్ట్ రాకముందే సీట్లు భర్తీ అయిపోతున్నాయి. ముందు చేరే విద్యార్ధులకు ఎటువంటి పరీక్ష ఉండదని తర్వాత చేరే విద్యార్ధులకు ర్యాంకులు ఆపై మార్కుల


## ఏరివేత షురూ..?

- రణరంగంగా మారిన కర్రెగుట్టలు
- గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు
- మూడురోజులుగా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్
- ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి
- ఇద్దరు జవాన్లకు గాయాలు
- అడవిలోకి వెళ్లవద్దని ఆదివాసీలకు హుకుం
- ఇళ్లకే పరిమితం..
- దీనంగా ఆదివాసీ చిన్నారులు..



బిక్కుబిక్కుమంటున్న ఆదివాసీలు

చర్ల : ఏప్రిల్ 24,(ప్రభాతవార్త ) తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు అటవి



2లో...

ప్రాంతం రణరంగంగా మారింది. మావోయిస్టు తెలం గాణా చత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ మావోయిస్టు సభ్యులు కేంద్రకమిటీ సభ్యులు కర్రెగుట్టలను సేఫ్ జోన్ గా






8వ పేజీలో...

## రైస్ మిల్ గుత్తేదారు నుండి డబ్బులు రికవరీ చేయిస్తాం

- మిల్లర్లు కట్ చేస్తే సమాచారమివ్వండి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

## ఫీజుల దోపిడి...

### (మొదటి పేజీ తరువాయి..)

ఆధారంగా తీసుకుంటామంటూ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వహించే పరీక్షలలో పాసైతే సీటు ఉంటుందని భయ భ్రాంతులకు గురిచేస్తూ వేసవికాలంలో కూడా సీట్లు భర్తీ చేసుకుంటున్నారు. దౌర్భాగ్య పరిస్థితి నేడు ఉత్పన్నమవుతుంది. నిబంధనలు వారికి పట్టవు అధికారులు పట్టించుకోరు. విద్యార్థి సంఘాలను, కుల సంఘాలను, రాజకీయ పార్టీలను అనేక వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. విద్యావ్యవస్థ వ్యాపారంగా మారింది. నానాటికి గాడితప్పుతున్న విద్యావ్యవస్థ మరింత ఆందోళన కరంగా తయారైంది.

### కార్పొరేట్ పేరుతో దందా

ఖమ్మంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు నర్సరీ కాని నుండి మొదలుకొని ఇంజనీరింగ్ కళాశాలల వరకు విద్యావ్యవస్థ గుప్పెట్లో పెట్టుకొని గల్లి గల్లికి బ్రాంచ్‌లను ఏర్పాటు చేసి ఒక్కొక్క విద్యార్థి నుంచి లక్షలాది రూపాయల ఫీజులను వసూళ్ల చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ అనే మాటే లేదు. ఎవరికి వారుగా ఇష్టానుసారంగా ఏడాదికి ఏడాది వేలాది రూపాయలు ఫీజులు పెంచుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి డబ్బు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఒక వడ్డీ వ్యాపారంగాను, గిరిగిరి రూపంలోను, పర్సంటేజీల రూపంలోను దోచుకున్న సొమ్మును బయట మార్కెట్‌లో చెలామణి చేస్తూ కొందరు బహుళ అంతస్థులను నిర్మిస్తున్నారు. ఒక విద్యా సంస్థ ఒక భవనంలో పనిచేస్తుంటే ఆ భవనానికి మాత్రమే పర్మిషన్ పొంది ఉండాలి. మరో భవనంలో విద్యను కొనసాగిస్తే ఆ భవనానికి కూడా పర్మిషన్ పొందాల్సి ఉంటుంది. కానీ ఒకే సంస్థ పేరుతో గల్లి గల్లికి బ్రాంచ్‌లు ఏర్పాటు చేసి కనీసం బోర్డులు కూడా లేకుండా వేలాది మంది విద్యార్థులను చేర్చుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. కొందరు ప్రైవేట్ విద్యా సంస్థ నిర్వాహకులు కార్పొరేట్ స్థాయి హంగామా హడాహుడి క్యాబిన్లను ఏర్పాటు చేసుకొని పేద మధ్యతరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసాలకు పాల్పడుతూ తమ విద్యా సంస్థలో చదవాలంటే విద్యార్థికి మంచి మార్కులు వచ్చి ఉండాలని లేకుంటే సెక్షన్ మారిపోతుందని తమ సంస్థలో సీట్లు లేవని తమ నిర్వహించే పరీక్షల్లో పాస్ కావాలని విద్యార్థులకు వచ్చిన మార్కులు కంటే తమ నిర్వహించే పరీక్షల్లోనే పాస్ కావాలని లేకుంటే సీటు దొరకడం కష్టమని మాయమాటలు చెప్పి విద్యార్థుల మధ్య పోటీతత్వాన్ని చూపి సీట్లు ఖాళీ ఉండవని ముందుగానే భర్తీ చేసుకోవాలని మాయమాటలు చెబుతూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు. మరో వైపు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తూ తమ కళాశాలలో లేదా పాఠశాలలో లేదా ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరాలని ఒకటికి పదిసార్లు ఫోన్లు చేస్తూ ఆఫర్ల మీద ఆఫర్లు ఇస్తున్నారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా అడ్డదారులకు పాల్పడుతున్నారు.

### డబ్బు వసూళ్లలో పోటీతత్వం

ఖమ్మంలో కొందరు ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వాహకుల మధ్య డబ్బు వసూళ్లే లక్ష్యంగా పోటీతత్వం పెరిగిపోయింది. ఒక విద్యాసంస్థ నిర్వాహకులు ఏడాది గడవకముందే ఒక బహుళ అంతస్తులు నిర్మిస్తే మరో విద్యా సంస్థ తాము తక్కువేమీ కాదని అంతకు రెట్టింపుగా బహుళ అంతస్థులను నిర్మిస్తున్నారు. విద్యార్థుల తాకిడి ఎక్కువతుంటే బహుళ అంతస్తులు నిర్మించడానికి సమయం లేక కిరాయి భవనాల్లో అద్దెకు తీసుకొని బోర్డులు లేకుండా బ్రాంచీలను ఏర్పాటు చేస్తున్నారు. మరోక విద్యా సంస్థ ఏడాది గడవక ముందే నలు దిక్కులా నాలుగువైపులా నర్సరీ నుంచి ఆపై ఉన్నత చదువుల వరకు పాఠశాలలు, కళాశాలలను నిర్వహిస్తున్నారు. ఒకరి మధ్య ఒకరికి విద్యా విధానంలో నాణ్యమైన విద్య అందించడంలో పోటీ ఉండాలనే కాని వక్కవారు కోట్లు సంపాదిస్తున్నారని అంతకంత రెట్టింపు డబ్బు పోగేసుకోవాలని విద్యను వ్యాపారంగా తయారుచేశారు. పుస్తకాలు, బెల్టులు, షూలు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అన్ని కూడా ఆయా విద్యాసంస్థల్లోనే స్టోర్లను ఏర్పాటు చేసి అమ్మకానికి పెడుతున్నారు. మరికొంతమంది అతిక తెలివి తేటలు చూపిస్తూ ఆయా విద్యా సంస్థలు ముద్రించిన పాఠ్య పుస్తకాలను ప్రైవేట్ బుక్ స్టాల్‌లో అమ్ముతున్నట్లు కటింగ్‌లు ఇస్తూ వ్యవస్థలను పక్కదారి పట్టిస్తూ ఒక్కొక్క విద్యార్థి నుంచి వేలాది రూపాయల సొమ్ములను అడ్డదారిలో దోచుకుంటున్నారు. డబ్బు సంపాదనపై ఉన్న ధ్యాస విద్యార్థుల చదువుపై చూపడం లేదు.

### – ప్రభుత్వ ఆదాయానికి గండి –

ఏడాదికి 500 కోట్ల రూపాయల విద్యా వ్యాపార లావాదేవిలకు పాల్పడుతుంటే ఆయా విద్యా సంస్థల నుంచి జీఎస్‌టి రూపంలో ఇన్‌కంటాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం రావాల్సి ఉంది. కానీ కొందరు ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వాహకులు జీఎస్‌టిని చెల్లించకుండా ఇన్‌కంటాక్స్ నుంచి తప్పించుకునేందుకు బ్లాక్ దందాకు పాల్పడుతున్నారు. విద్యార్థుల నుంచి వైట్ మని రూపంలో వసూళ్లు చేసిన సొమ్ముకు మ్యానువల్ రూపంలో రశీదులు ఇస్తూ కోట్లది రూపాయల సొమ్ము పోగేసుకుంటున్నారు. కంప్యూటర్‌లో ఇచ్చే బిల్లులకు లెక్కపత్రం ఉండదు. బ్యాంకు లావాదేవిలు అంతకన్న ఉండవు. సొసైటీ పేరుతో సర్వం మోసాల్లకు పాల్పడుతున్నారు. జీఎస్‌టి అధికారులు ఇన్‌కంటాక్స్ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి ఎంతమంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు వారు చెల్లించిన సొమ్ము ఎంత ఆ సొమ్ము బ్యాంకు లావాదేవిల ద్వారా జరిగాయా బ్లాక్ మని దందా ఏమేరకు జరిగింది అనే అంశాలపై దృష్టి కేంద్రికరించి ఈ ముఠా పాల్పడుతున్న చర్యలకు సంకెళ్లు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. రాజకీయంగాను పలుకుబడి కలిగి వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ ఏడాది తిరగకముందే కోటీశ్వరులుగా సమాజంలో చెలామణి అవుతున్నారు. సంవత్సరాలు తరబడి వ్యవసాయం చేసే రైతు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే విద్యను వ్యాపారంగా చేస్తున్న ఇటువంటి కేటుగాళ్లు మాత్రం లగ్జరీ జీవితాన్ని అనుభవిస్తున్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని వారి కుటుంబాలు అప్పుల పాలైనా కూడా ఫీజులు మాత్రం బెదిరింపులకు పాల్పడి విద్యార్థులను అవమానాలకు గురిచేసి తోటి విద్యార్థుల మధ్య అనేక ఇబ్బందులు సృష్టించి వారు అనుకున్న ఫీజుల డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. న్యాయవ్యవస్థను జోక్యం చేసుకొని ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, పేరెంట్స్ కమిటీలు, కులసంఘాలు అన్ని వ్యవస్థలు మేల్కొని ఇటువంటి వ్యవస్థలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

## ఏరివేత షురూ..?

### (మొదటి పేజీ తరువాయి..)

భావించి ఆ ప్రాంతంలో తలదాచుకున్నట్లు కేంద్ర రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలతో గత మూడురోజులు గా కర్రెగుట్టలు ను చుట్టుముట్టాయి భద్రతా బలగాలు. సుమారు రెండువేలకు పైగా విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న కర్రెగుట్టలను భద్రతా బలగాలు నాలుగు వైపులా చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. గురువారం హెలికాప్టర్లు డ్రోన్ల సహాయంతో మావోల స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పెద్దఎత్తున బాంబులు వేయడంతోపాటు కూబింగ్ చేపట్టడంతో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లకు గాయాలైనట్లు తెలిసింది. పెద్ద ఎత్తున మావోలు గాయపడే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్ కౌంటర్ ను బస్తర్ ఐజి సుందర్ రాజ్ దృవీకరించారు.

### గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు..

గురువారం కర్రెగుట్టల సమీపంలోని చిన ఉట్లపల్లి పెద ఉట్లపల్లి భీమారంపాడు పూజారికాంకేర్ గ్రామాలకు వెళ్లిన మీడియా బృందానికి ఆ గ్రామాల్లో నిషిద్ధ వాతావరణం నెలకొంది. మూడురోజులుగా ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యామని పోలీసులు గ్రామాలు విడిచి అటవి ప్రాంతంలోని వెళ్లవద్దని



ఆదేశించారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చెయ్యాలో పాలుపోని స్థితిలో ఇళ్లలోనే ఉంటున్నామని తెలిపారు.

### కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

కర్రెగుట్టలనే లక్ష్యంగా చేసుకొని గత మూడురోజులుగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. మరో రెండురోజులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగనున్నట్లు తెలుస్తుంది.

### టార్గెట్ హిడ్మా....

పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ కమాండర్ మోస్టు వాంటెడ్ మాడ్వీ హిడ్మా అలియాస్ లక్ష్యంగా ఆపరేషన్ కర్రెగుట్టలు సాగుతున్నట్లు సమాచారం. కర్రెగుట్టల్లో హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాలు పసిగట్టడంతోనే ఆపరేషన్ హిడ్మా లక్ష్యంగానే కూబింగ్ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బస్తర్ ఐజి సుందర్ ముగ్గురు మహిళా మావోయిస్టు చనిపోయారని ప్రకటించిన నేపధ్యంలో వారు పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ సభ్యులుగా భావిస్తున్నారు. దీంతో ఖచ్చితంగా హిడ్మా ఉండవచ్చినా ఓ అంచనాకు వచ్చినట్లు రూఢీ అవుతుంది. హిడ్మా కర్రెగుట్టల్లో ఉంటే మరికొందరు అగ్రనేతలు అక్కడే ఉండే అస్కారం లేకపోలేదు. ఈ క్రమంలో ఆపరేషన్ మరింత పకడ్బందీగా సాగే అవకాశం ఉంది. కర్రెగుట్టల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు తెలంగాణా రాష్ట్ర కమిటీ అగ్రనేతలు అక్కడే మకాం వేసినట్లు ఉన్నతాధికారులు ఓ అంచనాకు వచ్చారు. ఎన్ కౌంటర్ ఘటనా ప్రదేశంలో పెద్ద ఎత్తున ఆయుధాలు మందుగుండి సామాగ్రి ఇతర నిత్యవసర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

### ధీనంగా ఆదివాసీగా గ్రామాలు

చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలోని కర్రెగుట్టల్లో జరుగుతున్న తాజా పరిస్థితుల్లో ఆదివాసీల జీవనం కడుదమనీయంగా తయారైంది. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఉంది వారి జీవన గమనం.. తినడానికి నిత్యవసర వస్తువులు కావాలన్నీ ఎటుపోలేని పరిస్థితి వెళ్లామంటే వెళ్లనీయరు తినాలన్నా కష్టతరమైన పరిస్థితి అటవి ప్రాంతంలోని బాంబుల మోతతో ఆదివాసీ చిన్నారుల పరిస్థితి అత్యంత దమనీయంగా మారింది. ఎన్నడూ చూడని శబ్దాలు అలజడులతో ఆదివాసీలు బ్రతుకు జీవుడా అంటు జీవనాన్ని సాగిస్తున్నారు.

## గణనీయంగా పెరిగిన శ్రీరామనవమి ఆదాయం

### (మొదటి పేజీ తరువాయి..)

దేవస్థానం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 06వ తేదీన జరిగిన శ్రీసీతారామనవమికి భక్తుల ద్వారా సమకూరే ఆదాయం గణనీయంగా పెరిగింది. గత ఏడాది రూ.2కోట్ల చేరువకు చేరుకున్న ఆదాయం ఏ యేడు రెండున్నర కోట్ల పై చిలుకుకు చేరింది. ఈ మేరకు గురువారం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి ఆదాయ వివరాలను వెల్లడించారు. సెక్టార్ టికెట్ల ద్వారా రూ.1,32,83,000లు సమకూరగా, రూ.5వేల విలువ కలిగిన పరోక్ష సేవ ద్వారా రూ.3,45,000లు, రూ.1,116ల విలువ కలిగిన పరోక్ష సేవ ద్వారా రూ.5,02,200లు, పోస్టల్ శాఖ ద్వారా అంతరాలయ అర్చన సేవకు రూ.8,78,150లు, పోస్టల్ శాఖ ద్వారా తలంబ్రాల ఆదాయం రూ.6,64,225లు, టీజీఆర్టీసీ కార్గో ద్వారా తలంబ్రాల ఆదాయం రూ.41,09,200లు, ఆన్‌లైన్‌లో టెంపుల్ వెబ్‌సైట్ ద్వారా రూ.5,06,750లు, ప్రచార సేవ ద్వారా తలంబ్రాల ఆదాయం 13,87,050లు సమకూరాయని వెల్లడించారు. అదేవిధంగా ప్రసాదాల ఆదాయం విషయానికి వస్తే చిన్న లడ్డూ ఆదాయం రూ.49,07,775లు, మహాలడ్డూ ఆదాయం 2,89,000, పులిహోర ఆదాయం రూ.30వేలు, చక్కరపొంగళి ఆదాయం రూ.4,140లు, బెల్లం రవ్వకేసరి ఆదాయం రూ.2,900లు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ యేడు మొత్తం మీద ఆదాయం రూ.2,69,09,390లు సమకూరినట్లు తెలియజేశారు. గత సంవత్సరం శ్రీరామనవమికి ఆదాయం 1,89,61,124లు వచ్చినట్లు తెలిపారు.

## మా తాత రైతు కావడం వల్లే ఐఏఎస్ అయ్యా

### శాస్త్రవేత్తలు కూడా రైతుల సలహాలు స్వీకరించండి...

### రైతు సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటలపై సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు రైతుల నుండి కూడా పంటల సాగుపై సలహాలు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వ్యవసాయశాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పలువురు శాస్త్రవేత్తలతో పాటు, సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ ఏ రంగంలోనైనా రాణించాలంటే విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని, కలెక్టర్‌గా ఉన్న రైతు కుటుంబం నుండే వచ్చానని, ప్రతి ఒక్కరు కూడా ఆయా రంగాలలో అవగాహన పెంపొందించుకుని సలహాలు తీసుకుంటేనే ఆయా రంగాలలో రాణిస్తారని గుర్తు చేశారు. ఆయా రంగాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుంటేనే భవిష్యత్తులో రాణిస్తారని అహం వీడితే మంచి ఫలితాలు వస్తాయని, గుర్తు చేశారు. వ్యవసాయ విద్యాలయంలో శాస్త్రవేత్తలుగా తయారైన యువ శాస్త్రవేత్తలు వ్యవసాయ పంటలపై రైతులకు పంటల దిగుబడిపై పూర్తి సహకారం అందించాలని కోరారు. రైతే దేశానికి వెన్నుముక అనే నినాదాన్ని యువ శాస్త్రవేత్తలు రైతుకు పండించిన పంటపై గిట్టుబాటు అయినప్పుడే ఆ నినాదం నిజమౌతోందని, రైతులను గౌరవించాలని గుర్తు చేశారు. తన తాత రైతు కావడం వల్లే తాను ఐఏఎస్ అయ్యానని ఈ సందర్భంగా యువ శాస్త్రవేత్తలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. పుల్లయ్య, శాస్త్రవేత్తలు హేమంత్‌కుమార్, రవి కుమార్, ఏఓ ఎం.తాజుద్దీన్, తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎంపిడిఓ సురేష్‌బాబు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, నాయకులు కోటారెడ్డి, కోటయ్య, గంటల వెంకటాచారి, శీలం సత్యనారాయణరెడ్డి, చలపతిరెడ్డి, ఏపిఎం అశోకరాణి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు మహిళ మృతి..

**సత్తుపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగకు ప్రజలు విలవిలలాడి పోతున్నారు. మండుటెండలకు ఉక్కపోత కూడా తీవ్రమైంది. దీంతో జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన నిమ్మగడ్డ తులశమ్మ(64) గురువారం వడదెబ్బతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నిమ్మగడ్డ తులశమ్మ గత నాలుగు రోజుల క్రితం పనులు చేస్తుండగా వడదెబ్బ తగలటంతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తులశమ్మ మృతి చెందింది.

## ఘన నివాళ్ళులర్పించిన డా.మట్టా..



పట్టణానికి చెందిన ప్రజాపక్షం విలేకరి నిమ్మగడ్డ శ్రీకాంత్ మాతృమూర్తి తులశమ్మ వడదెబ్బతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం రాజీవ్ నగర్‌లోని వారి నివాసానికి చేరుకుని మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళ్ళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. దయానంద్ వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, కమల్ పాషా, షరీఫ్, ఐ శ్రీను, రామారావు, పార్థసారధి తదితరులున్నారు.

## నేత్రాలు దానం...

తులశమ్మ నేత్రాలను లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో సేకరించి నేత్రనిధికి తరలించారు. తులశమ్మ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ తదితరులు అభినందించారు.

# ఆవుల అక్రమ రవాణా ముఠా చేతిలో గాయపడ్డ బీజేపీ నేత బీరకా సాయిశ్రీను

## - పరామర్శించిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని జింకలగూడెం గ్రామం నుండి హైదరాబాద్ కు తరలించడానికి సిద్ధంగా ఉన్న వందకు పైగా ఆవులు ఉన్నాయనే సమాచారం తెలుసుకున్న బూర్గంపాడు మండల అధ్యక్షులు బీరకా సాయిశ్రీను బుధవారం రాత్రి ఆవులు ఉన్న ప్రాంతం కు వెళ్లారు. అవి ఎవ్వరివి అని తెలుసుకునే ప్రయత్నం చేస్తుండగానే జింకలగూడెం గ్రామానికి చెందిన ఆవుమాంసం అమ్ముకునే సుమారు 8 మంది ఒక్క సారి కత్తులతో కర్రలతో దాడి చేసినారు. ఆవు మాంసం వ్యాపారస్తులు చేసిన దాడిలో బీజేపీ మండల అధ్యక్షుడు అయిన బీరకా సాయి శ్రీను ఎడమ చెయ్యి విరిగిపోయింది. తలకు, శరీరం లో అనేక చోట్ల తీవ్ర గాయాలైనాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ నాయకులు పోలీసులకు విషయం తెలియచేసి గాయాల పాలైన సాయిని బుధవారం రాత్రి పాల్వంచ లోని ఒక ప్రయివేట్ హాస్పటల్ లో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు ఆస్పత్రికి వెళ్లి సాయిశ్రీనును పరామర్శించారు. రాత్రి పోలీసులకు సమాచారం తెలియడంలో సుమారు వందకు పైగా ఆవులను స్వాధీనపర్చుకున్నారు. చట్ట వ్యతిరేకంగా వందల సంఖ్య లో తరలిస్తున్న ఆవులను కాపాడటానికి వెళ్లిన బీజేపీ మండల అధ్యక్షుడిపై దాడిని తీవ్రంగా కండిస్తున్నాం. ఈ జిల్లా నుండి హైదరాబాద్ కు, ఇతర ప్రాంతాలకు భారీ ఎత్తున తరలివెళ్తున్న ఆవులను కచ్చితంగా బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాపాడుతారని అదేవిధంగా ఈ జిల్లా లో కొన్ని ప్రాంతాలలో స్థానిక అధికారులు కొందరు ఈ అక్రమ ఆవుల తరలింపు విషయం తెలిసిన పట్టించుకోకపోవడం బాధాకరం అని, ఇప్పటికైనా భద్రాద్రి జిల్లా లోని అనేక ప్రాంతాల్లో నుండి రాష్ట్రం నలుమూలలకు అక్రమంగా వెళ్తున్న ఆవులను ప్రతి చెక్ పోస్ట్ వద్ద అడ్డుకోవాలని కోరుతున్నాం లేని యెడల ఆవుల రక్షణ కోసం స్థానిక యువతే ఆవులను కాపాడతారు ఇంకో సారి ఆవులను రక్షించడానికి వచ్చిన వారి మీద దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు వుంటాయి అని తెలియచేస్తున్నాం నిన్న రాత్రి ఈ విషయం తెలుసుకొని తక్షణమే స్పాట్ కు వెళ్లిన బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్, సాగర్, అవినాష్ లకు ప్రేత్యేక కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నాయకులు కార్యకర్తలు.



# 07 కేజీల గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



ఆంధ్రఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్రఒరిస్సా బోర్డర్ నుంచి భద్రాచలం మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలంలోని కూనవరం రోడ్డులో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి గంజాయిని తూకం వేయగా ఏడు కేజీలు ఉన్నట్టు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు బజాజ్ పల్సర్ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న గంజాయి విలువ రూ. 3.5 లక్షలు గా ఉంటుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్, సిబ్బంది హబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెల మృతి

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



మండలంలోని రావికంపాడు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి కుక్కల దాడిలో గొర్రెల మృతి చెందిన ఘటన గురువారం వెలుగులోనికి వచ్చింది వివరాలు ఎలా ఉన్నాయి చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన ఆనంగి పెద్ద పకీరుకు చెందిన గొర్రెలు ఇంటికి కొంచెం దూరంగా ఉన్న దొడ్డె గొర్రెలను ఉంచాడు గురువారం తెల్లవారుజామున అదే గ్రామానికి చెందిన కుక్కల గుంపు దాడి చేయగా 12 గొర్రెలు మృతి చెందాయి గురువారం ఉదయం గొర్రెల పాక వద్దకు వెళ్లి చూడగా చనిపోయిన గొర్రెలను చూసి పకీర్ బోరుమన్నాడు



చనిపోయిన గొర్రెలు విలువ సుమారు రెండు లక్షల పైగా ఉంటుందని వాపోయాడు కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ఇచ్చి రైతు నాదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నేరాలు-దారుణాలు

# రైతు ఉసురు తీసిన అప్పులు

## - దిగుబడి లేదు ధర తగ్గిందని మనోవేదన

## - పురుగు మందు త్రాగి రైతు మృతి

**కారేపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**



పంటల కోసం పెట్టిన పెట్టుబడులు తీరే ఆశ లేక పోవటంతో చావే శరణ్యమని తలచిన రైతు పురుగుమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కారేపల్లి మండలం దుబ్బతండాలో చోటుచేసుకుంది. దుబ్బతండాకు చెందిన లావుడ్యా భద్రు(52) రెండు ఎకరాలలో మిర్చి, రెండు ఎకరాలలో పత్తి వేశాడు. చీడపీడలతో దిగుబడి తగ్గింది. ధరలతో దిగులు పడిన భద్రు పెట్టుబడులు తీరేదెట్ల అని మదన పడేవాడు. మూడేండ్లుగా ఏడాదికి ఏడాది ఇదే పరిస్థితి దాపురించింది. ఈక్రమంలో కారేపల్లిలోని ఓ షాపులో గుమస్తాగా చేరాడు. అయినా పంటలకు పెట్టిన పెట్టుబడులు తీరే మార్గ కనిపించక పోవటం తీవ్ర మదనలో చావే పరిష్కారం గా తలంచిన భద్రు తన మిర్చి తోట వద్దకు వెళ్లి గడ్డి మందును సేవించాడు. ఇంట్లో ఉన్న భార్యకు ఫోన్ చేసి తాను గడ్డి మందు తాగినానని, పిల్లలు జాగ్రత్త అని ఫోన్ పెట్టేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు చేను వద్దకు వెళ్ళి భద్రును మోటర్ సైకిల్ ఇంటికి తీసుకవచ్చి వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ భద్రు మృతి చెందాడు. మృతునికి భార్య అచ్చమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రశాంత్ పోలీసులకు పిర్యాదు చేయటంతో ఏఎస్సై నాగరాజకుమారి సంఘటన స్థలాన్ని సందర్శించి విచారణ చేశారు.

# కామేపల్లిలో కరెంట్ సత్యం మృతి

## - సంతాపం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సీనియర్ విద్యుత్ కార్మికుడు పెద్దోజు సదానంద చారి (కరెంట్ సత్యం) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. గత 60 సంవత్సరాలుగా మండలంలో విద్యుత్ పనులు చేస్తూ అందరి మన్ననలను పొందిన సత్యం మృతి ప ట్ల గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు, విద్యుత్ అధికారు లు, కార్మికులు, పలువురు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబాని కి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సత్యం సేవలు మరువలేనివని అన్నారు.

# ద్విచక్ర వాహనం అదిపి తప్పి యువకుడి మృతి

**ఆళ్లపల్లి 24 ఏప్రిల్ ప్రభాతవార్త:**



ద్విచక్ర వాహనం అదిపి తప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాలకు వెళ్తే మండల కేంద్రంలో అనంతోగు గ్రామంలో ఆర్ఎంపి వైద్యం నిర్వహిస్తు జీవనం సాగిస్తున్న కళ్లెం సాయి చరణ్ 25 వివాహ వేడుకకు పక్క గ్రామమైన జున్నేలగూడెం రాత్రిసమయంలో వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి లోయలో పడిపోవడంతో ఎవరు చూడకపోవడంతో తెల్లవారుజామున ఒక రైతు చూసి గ్రామస్తులకు కుటుంబ సభ్యులు తెలియజేయడంతో తక్షణమే 108 సాయంతో కొత్తగూడెం వైద్యశాల కు తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు కొడుకు కూతురు ఉన్నారు మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు

## పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని సౌకర్యాలు సమకూర్చాలి

**-హెచ్ఎంలు, టీచర్లు, వార్డెన్‌లు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, వార్డెన్ లు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా హెచ్ఎం, వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు దుమ్ముగూడెం మండలం మరియు చర్ల మండలంలోని ఆశ్రమ పాఠశాలలను, వసతిగృహాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాఠశాలల్లో కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలలోని డార్మెటరీ, డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, టాయిలెట్, బాత్రూం ఇతర మోలిక వసతుల మైనర్, మేజర్ రిపేర్లు పనులు ప్రగతిలో ఉన్నవి నెల రోజులలో పూర్తి కావాలని, ఇంకా పాఠశాలలకు, వసతి గృహాలకు అవసరమయ్యే మోలిక వసతులకు



సంబంధించిన పనుల వివరాలు మరియు ప్రీ ఫ్యాబ్రికేటెడ్ డైనింగ్ హాల్ సంబంధించినవి డి ఈ పరిధిలో ఉన్నవి ఏఈలు ద్వారా ప్రతి పాఠశాలను సందర్శించి ప్రతిపాదనలు తయారుచేసి 15 రోజులలో తనకు సమర్పించాలని అన్నారు. పాఠశాలలను ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజులు ముందే పాఠశాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని, పాఠశాలలు తెరవగానే విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు వచ్చేనాటికి ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని, అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు మంచినీరు అందించడానికి ఆర్ఓ ప్లాంట్లు, బోర్లు గాని, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, అదేవిధంగా కరెంటు సమస్య లేకుండా చూడాలని, పాఠశాలల్లో మరియు వసతిగృహాలల్లో మేజర్ రిపేర్లు ఏమైనా ఉంటే సంబంధిత హెచ్ఎం వార్డెన్లు ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి ప్రతిపాదనలు తయారు చేయించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో, వసతి గృహాలలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నీరు నిల్వ ఉండే చోట ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అలాగే పాఠశాల తరగతి గదులలోని గోడలు మరియు పైన ప్యాచ్ వర్క్ ఉంటే తప్పనిసరిగా చేయించాలని, ప్రహరీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్ వాష్ చేయించాలని, ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని, అందుకు తప్పనిసరిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సావిత్రి, డి ఈ హరీష్, ఏ ఈ రవి, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం




## నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠకు లక్ష విరాళం

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**



బూర్గం పహాడ్ మండల పరిధిలోని ఇరవెండిలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠ, ముత్యాలమ్మతల్లి, అభయాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగవైభవంగా కొనసాగుతుంది. తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల నిమిత్తం రూ.లక్ష విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. తమ కుమారులు ప్రవాస భారతీయులు తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ సహకారంతో ఈ విరాళం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పంచాక్షరయ్య ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయరేణుక దంపతులు, పీఏసీఎస్ అధ్యక్షుడు బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచి కొర్సా లక్ష్మి, గ్రామ పెద్దలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడిపై దాడి చేసి అత్యాయత్నంకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**సారపాక,ఏప్రిల్ 25, ప్రభాత వార్త :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకల గూడెం గ్రామంలో అక్రమంగా గోవులను తరలించే లారీని అడ్డుకోబోయిన బిజెపి మండల అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ మరియు మరో కార్యకర్తపై జింకల గూడెం గ్రామానికి చెందిన కొంతమంది మైనార్టీలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి చంపుటకు ప్రయత్నించారని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. సారపాక లో ఉన్న బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీ జిల్లా



అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలో విచ్చలవిడిగా గోవుల వ్యాపారం నిర్వహిస్తుంటే ప్రశ్నించిన మండల అధ్యక్షుడు పై విచక్షణారహితంగా కొట్టి గాయపరచడం సమంజసం కాదని అన్నారు . దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. న్యాయపరంగా అన్ని హక్కులు ఉంటే దొంగ చాటుగా గోవులను ఎందుకు తీసుకెళ్తున్నారో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మండలంలో కొంతమంది వ్యక్తులు మాఫియాగా ఏర్పడి గోవులను సరఫరా చేస్తున్నారని ఇటువంటి వాటిని ప్రతి హిందువు ఖండించాలని పేర్కొన్నారు .ఈ సమావేశంలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు ప్రసాద్ రావు, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, బాలు నాయక్, బాలాజీ, సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని గులాబీ నేతల బైక్‌ర్యాలీ

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో. కన్వీనర్ అయినవోలు పవన్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని గురువారం చర్ల టౌన్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చలో చలో వరంగల్ జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఛలో వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీలు కోదండరామయ్య, సోయం కృష్ణవేణి, పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంభతిని రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పల సౌజన్య, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పోలిన రామచంద్రరావు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, తోటమల్ల రవి ,తడికల బుల్లేబ్బాయి, సంతపూరి సతీష్, పోలూరి సుజాత, కూర సుజాత, వేములవాడ కృష్ణ, పాగా రాంప్రసాద్, తడికల రమేష్, గాదంశెట్టి కిషోర్, కుకడపు సాయి, సృజన్, ఎడ్ల రామదాసు, కొంగూరి సోమరాజు, తడికల చంద్రశేఖర్, బట్ట కొమరయ్య, సిద్ధి సంతోష్, బంటు వేంకటేశ్వరరావు, ఆర్ఎంపి రాజు, బిక్షం, గుమ్మల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్య కుటుంబానికి చేయూత ఆపన్న హస్తం

**దుమ్ముగూడెం, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:**



పుట్టుకతో అంగవైకల్యంతో బాధ పడుతున్న దుమ్ముగూడెం మండలం పర్ణ శాల గ్రామపంచాయతీ పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన సోయం రాము అనే వికలాంగుడికి గురువారం బుర్గంపాడు మండలం మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయం తో ఆపన్న హస్తం అందించారు. అంగవైకల్యంతో బాధపడుతున్న రాము తల్లి సావిత్రి అనారోగ్యంతో మరణించి తండ్రి సత్యం కరోనా సమయంలో మరణించడంతో తొడబుట్టిన అక్క సమ్మక్క అన్ని తానే ఆలనా పాలన చూసుకుంటుందని అలాంటి కుటుంబం కేవలం అంగవైకల్యంతో బాధపడుతున్న రాము కు నెల నెల వచ్చే పింఛన్ పైనే జీవనం సాగిస్తుండగా ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో చైయూత ట్రస్ట్ దృష్టికి రాగానే ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి , గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాది నర్సి రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కరాటే బెల్ట్ టెస్ట్ ప్రధానోత్సవం

**సారపాక, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**



సారపాకలోని ఐ టి సి- పి ఎస్ పి డి సెంట్రల్ ప్లాజా వద్ద "భద్రాద్రి మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కరాటే డు ఇండియా మయూరి క్లబ్ మిత్ సుయ కై హయాసి హాసితో రియ శైలి ప్రకారం నిర్వహించిన ఈ పరీక్షలో ఎల్లో బెల్ట్ నుండి బ్రౌన్ బెల్ట్ వరకూ విద్యార్థులు తమ ప్రావీణ్యతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, సారపాక ప్రాంతాల నుండి మొత్తం 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఐ టీ సి పి ఎస్ పి డి విద్యార్థులు, రెడ్ క్రాస్ బిల్డింగ్ కరాటే టీం, సారపాక కరాటే పీఠం విద్యార్థులు, అలాగే మయూరి క్లబ్‌కి చెందిన కరాటే టీం సభ్యులు ఉన్నారు. విద్యార్థుల ప్రతిభను కీర్తిస్తూ తెలంగాణ సీనియర్ కరాటే మాస్టర్ శేఖర్ వారిని సన్మానిస్తూ సర్టిఫికెట్లు, బెల్ట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కరాటే డెమోన్స్ట్రేషన్లు కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వారి ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులుగా సీనియర్ కరాటే ఇన్‌స్ట్రక్టర్లు నాగార్జున్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదానానికి రూ.75 వేల విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరానికి గురువారం రూ.75 వేల విరాళాన్ని ఇరువురు భక్తులు అందజేశారు. ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన హారతి జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేశారు. భద్రాచల వాస్తవ్యులు మల్లాది శారదా దేవి వారి కుమారుడు, కోడలు మల్లాది రవీంద్రనాథ్, సుశీల పేరు మీద బాబా ఆలయంలో జరుగు శాశ్వత అన్నదానానికి రూ.50వేల రూపాయలు విరాళాన్ని ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణకు అందజేశారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు 2 కొమ్మనాపల్లి వెంకటరమణ కోశాధికారి, గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆరోగ్యరీత్యా దాత గుడికి రాలేకపోవడంతో కమిటీ సభ్యులే వారి ఇంటికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటో, ప్రసాదం అందచేశారు. గురువారం బాబా ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి మందరపు భాస్కర్ రావు,బేబీ దంపతులు రూ.25వేల విరాళాన్ని ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావుకు అందజేశారు. గురువారం ఆలయ కమిటీకు దాతలు అందించిన విరాళాలతో వెయ్యి మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పహల్గమ్‌లో మరణించిన వారికి టీఎన్‌జీవోస్ ఘననివాళి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** ఇటీవల జమ్ము కాశ్మీర్ పహల్గమ్ నందు ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో అశువులు బాసిన 27 మంది చిత్రపటాలకు స్థానిక టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో స్థానిక నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ భద్రాచలం నందు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి,



మౌనం పాటించారు. తదనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి పాకిస్తాన్ చర్య పట్ల తీవ్ర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ కార్యదర్శి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామల శ్రీనివాస్, సాధిక్ భాష, ట్రెజరర్ పడిగ నరసింహారావు, బాలకృష్ణ, హరన్, గాంధీ, లింగమూర్తి, వెంకటరమణ ,మల్లికార్జున, ప్రసాద్ ,శాంత కుమారి, గంగరాజు, అన్వర్, పాపారావు, సత్యనారాయణ, తదితరులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు

## మంచినీరు డ్రైనేజ్ సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తాం...

- సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలు కుండలతో నిరసన
- అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో మంచినీరు డ్రైనేజీ కోతుల కుక్కల బెడద వంటి స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు విడుదల చేయాలని ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక సింగరేణి హెడ్ ఆఫీస్ పార్కు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలు కుండలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ... కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో సిపిఎం సర్వే నిర్వహించిందని ఇందులో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్ళ సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కిన్నెరసాని నీరు 15 రోజులకు ఒకసారి చుట్టం చూపున రావడంతో ఒక కిలోమీటర్ దూరం వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. వేసవికాలం వచ్చి ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని రకాల అర్హతలు ఉండి కొత్త పెన్షన్లకు దరఖాస్తులు చేసుకుంటే నేటికీ దరఖాస్తులు మంజూరు చేయకుండా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన ఆరోపించారు. కోతులు కుక్కల బెడద నుండి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే అవి కరిచి గాయాల పాలవుతున్న మున్సిపల్ అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.సుమారు రెండు గంటల పాటు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంతో మున్సిపల్ డి ఈ శ్రీనివాస్, మేనేజర్ ప్రసాద్ లు ధర్నా వద్దకు వచ్చి ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కిన్నెరసాని మంచినీటి సమస్య వారం రోజుల్లో పరిష్కారం చేసి ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న, సందుకూరి లక్ష్మీ, నందిపాటి రమేష్, టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్, ఆలేటి శ్రీను, నాగకృష్ణ, సీనియర్ నాయకులు కే హెచ్ ప్రసాద్, ఎన్ఎస్ రాజు, కొలిపాక వెంకటేశ్వర్లు, నాయకులు కుక్కల ముతేష్, శివ, గిరి, రమ, రామ్‌చరణ్, సాహెబి వెంకటేష్, మరియా తదితరులు పాల్గొన్నారు.

## మేడే సాక్షిగా సమస్యల పరిష్కారం కోసం ప్రతినబూనుదాం

- సింగరేణి పరిరక్షణకు కార్మికవర్గం ఒక్కటవ్వాలి
- మేడే పోస్టర్లు ఆవిష్కరణ



**కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారంకోసం, కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతినబూనాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగవెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి పిలుపునిచ్చారు. 139వ మేడే సందర్బంగా యూనియన్ ప్రచురించిన డిమాండ్ల గోడ ప్రతిని గురువారం ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరిభవంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నూతన బొగ్గుగనుల ప్రారంభించాల్సిన అవసరం ఉందని, బొగ్గు వెలికితీత పనుల్లో ప్రేవేటి కార్మికులను నియమించే విధానాన్ని యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 40వేల కోట్లను తక్షణమే తిరిగి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో మేడేను జరపాలని, బొగ్గుగనుల, ఉపరితల విభాగాల్లో మేడే జెండాలను ఆవిష్కరించాలను కోరారు. సమావేశంలో నాయకులు ఎస్వి రమణమూర్తి, మల్లయ్య, రాజేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిని కలిసిన కొత్తగూడెం డి ఎస్పీ



**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్ ను గురువారం కొత్తగూడెం డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ మరియు వారి బృందము కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం.కరుణాకర్, టి.రమేష్ కుమార్, కె.శివప్రసాద్,రాయల వెంకటేశ్వరరావు ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు రమణారెడ్డి,రవి,చంద్రశేఖర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా ఎం. రాజేందర్ బాధ్యతల స్వీకరణ

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా ఎం. రాజేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగ ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను బహుకరించారు. ఆయన మొదటి అదనపు చీఫ్ జ్యుషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గా పని చేస్తూ బదిలీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతు.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే సేవలను మరియు కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తామని అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పెహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం

- అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**



జమ్మూకాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కండిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ... ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మిచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్ఫ్య, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిని కలిసిన కొత్తగూడెం డి ఎస్పీ

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత ను గురువారం కొత్తగూడెం డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, వారి బృందము కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం కరుణాకర్ టి రమేష్ కుమార్ కె శివప్రసాద్ రాయల వెంకటేశ్వరరావు ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు రమణారెడ్డి,రవి,చంద్రశేఖర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు, ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలి...

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కొత్వాల**

**- దంతెలబోర క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు**

**అందజేత**



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

క్రీడాకారులు గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర గ్రామంలో నాలుగు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. గత 20 రోజులుగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దంతెలబోర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాల్వంచ, బూర్గంపాడు, ములకలపల్లి, కుక్కునూరు మండలాల క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. చివరి రోజు గురువారం ఫైనల్ పోటీలను కొత్వాల ప్రారంభించారు. అనంతరం మొదటి బహుమతి గెలుచుకున్న బూర్గంపాడు మండలం జట్టుకు 25 వేల రూపాయల నగదు, రెండవ బహుమతి గెలుచుకున్న ములకలపల్లి మండలం జట్టుకు 15 వేల రూపాయల నగదు తోపాటు షీల్డులను కొత్వాల బహుకరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, గ్రామా స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దంతెలబోర యూత్ నాయకులు పోలెబోయిన నాగరాజు, పోలెబోయిన కిరణ్, కొండబోయిన సతీష్, సొసైటీ, పెద్దమ్మతల్లి పాలకవర్గం డైరెక్టర్లు చౌగాని పాపారావు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలి కాశ్మీర్ మరణ కాండను ఖండిస్తున్నాం...

**- ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కొత్తగూడెం**



**కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని మృతి చెందిన కుటుంబాలకు ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కొన్ని నిమిషాలు మోనం పాటించి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యమని ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని రేపు 25 న శుక్రవారం నాడు అన్ని మసీదులలో పహల్గం ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయీమ్ ఖురేషి, అబ్దుల్ రబ్, ఏడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఆబిద్ హుస్సేన్, షరీఫ్ భాయ్, సయ్యద్ అన్వర్ అలీ, బాబు జానీ ఖాన్, రామవరం మస్జిద్ అధ్యక్షులు, అంకుష్, ఉస్మాన్, షమీయుద్దీన్ , ఎండి జమాల్,ఖాజా ఉస్మాన్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# పెహాల్గామ్ మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

**- నిరసన ప్రదర్శన చేసిన జర్నలిస్టులు**



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కొత్తగూడెం జర్నలిస్టులు కోరారు. పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులను నిరసిస్తూ గురువారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో వారు నిరసన ప్రదర్శన చేశారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. సుందరమైన కశ్మీర్‌లో రక్తపుటేరులు పారించిన ఉగ్రవాదులను క్షమించవద్దన్నారు. దేశంలో అలజడులు సృష్టించి భయానక వాతావరణాన్ని, మారణహోమాన్ని సృష్టించిన పాకిస్తాన్ టెర్రరిస్టులను వదలవద్దని, వారికి తగిన గుణపాఠం చెప్పాలని కేంద్రాన్ని కోరారు. ఇటువంటి సమయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నారు. తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ చర్యలను ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని పేర్కొన్నారు.

## ఆరాధనోత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

కొత్తగూడెంలోని పుట్టపర్తి సాయిబాబా ఆరాధనోత్సవాల్లో భాగంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామవరంలోని సంచారజాతుల వారికి చెప్పులు అందించారు. అదే విధంగా కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లలోని యాచకులకు ఆహార పొట్లాలు అందించారు. ఈ కార్యక్రమంలో మనోహర్‌బాబు, సత్యనారాయణ, రాంకుమార్, యూత్ ఇంచార్జి అనురాధ, అనూప్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి...

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**



రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం బి.ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు ఏప్రిల్ 27 ఆదివారం నాడు జరగబోయే బి ఆర్ ఎస్ 25వ రజతోత్సవ సభకు లక్ష్మీదేవిపల్లి మండలం నుండి కార్యకర్తలందరూ తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, ఆత్మకమితి మేజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మాజీసర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, టీ ట్రైప్స్ మునీర్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చెర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హోలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెరుపు రమేష్, మెకానిక్ సురేష్, శ్రీను, పొగాకు వెంకటేశ్వర్లు , రేగళ్ల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి...

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

మహిళలు అన్నీ రంగాల్లో రాణించి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని రాహుల్ గాంధీ నగర్ లో గురువారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ లో కొత్వాల మహిళా సోదరీమణులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... మహిళలు కష్టించే తత్తం మరెవ్వరికీ సాధ్యం కాదన్నారు. అన్నీ వర్గాల ప్రజలు మహిళలకు సంపూర్ణ మద్దతు, సహకారం అందించి సమాజ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వర్లు, వేణు, గజ్జి శ్రీను, రాంబాబు, నర్సింహారావు, శ్రీలత, మహిళలు, పాల్గొన్నారు.

## న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ స్వాగతం




**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత , డీఎల్ఎస్ఏ సెక్రటరీ రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టిన కె. కిరణ్ కుమార్ లకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక స్వాగతం తెలియజేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయ పి. వసంత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు, జూనియర్ సివిల్ జడ్జి సాయి శ్రీ పాల్గొన్నారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... "బెంచ్ , బార్ న్యాయవ్యవస్థ యొక్క పరస్పరావలంబిత భాగాలు. న్యాయమూర్తులు న్యాయాన్ని అమలు చేస్తారు, న్యాయవాదులు న్యాయాన్ని ప్రజలవద్దకు చేర్చే వారని" చెప్పారు. ఈ రెండు వ్యవస్థల మధ్య పరస్పర గౌరవం, సహకారం కొనసాగితేనే ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయం లభించగలదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, కోశాధికారి కె, చిన్నికృష్ణ , మహిళా కార్యదర్శి అడపాల పార్వతి, గ్రంథాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై అవగాహనా సదస్సు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు

**బోనకల్, ప్రభాతవార్త :**

ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కరించబడని భూ సమస్యలకు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎస్సార్ ఫంక్షన్ హాల్లో గురువారం మండల తహసిల్దార్ అనిశెట్టి పుణ్యం చందర్ అధ్యక్షతన భూభారతి2025 చట్టంపై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావులు మాట్లాడుతూ ధరణి స్థానంలో వచ్చిన భూభారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. అనంతరం ఖమ్మం ఆర్డీవో జీ నరసింహారావు పవర్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలను క్లుప్తంగా వివరించారు, భూ సమస్యలు ఉన్న భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరి స్తారని తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. అదే విధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సూచించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్



అధికారి, కలెక్టర్కు అధికారాలు కల్పించారని వివరించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామన్నారు. గ్రామాల్లోనే రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ప్రదర్శిస్తారని ఆర్డీవో తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి ప్రతి గ్రామంలో గ్రామపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మనిషికి ఆధార్ కార్డు మాదిరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తారని, దీంతో భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. పెండింగ్లో ఉన్న సాదాబైనామా పరిష్కారం కోసం త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయన్నారు ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి కడారి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఇరిగేషన్ డిఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, ఏఈ కూరపాటి రాజేష్, ఏపిఎం కట్టా సురేంద్రబాబు, ఆయా రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, గ్రామపంచాయతీల కార్యదర్శులు, మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మేడేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ముదిగొండ ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో పార్టీ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు ముదిగొండ మండలంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గురువారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలోని సామినేని హరిప్రసాద్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వచ్చే నాయకులకు, కార్యకర్తలకు వాహనాలు ఏర్పాట్లు, భోజన వసతులపై చర్చించారు. ఈ సమావేశాన్ని కేసీఆర్ కనివిని ఎరిగిన రీతిలో నిర్వహిస్తున్నట్లు యావత్తు రాష్ట్ర మొత్తం ఈ సభకు ఎదురు చూస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి భారీఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వస్తున్నారని అలాగే మన మండలం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తరలిరావాలని



పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పోట్ల ప్రసాద్ బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు, ఆనంతరాములు, కొత్తపల్లి నాగార్జున, బిక్షం, శంకర్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం..

## - రైతుల అవగాహన సదస్సులో డిఆర్ఓ

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 24 :**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. మండలం పరిధిలోని నాగులవంచ వివిసి కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)2025 పై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను




సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు... ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపిడివో శ్రీనివాసరావు, తహసీల్దార్ కె. అనంత రాజు, వ్యవసాయ శాఖ అధికారిణి మానస, వివిధ శాఖ ల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# చింతకాని ఆర్టిఐ ప్రెసిడెంట్‌గా కోటేశ్వరావు

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 24:**



చింతకాని ఆర్టిఐ ప్రెసిడెంట్ గా అనంతసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల కోటేశ్వరరావు ను నియమించడం జరిగిందని ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ బసవసింగ్ ఉత్తర్వులు జారీ చేశారు జిల్లా స్థాయిలో ఆర్టిఐ సమావేశం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా కోటేశ్వరావు ను చింతకాని మండలం ఆర్టిఐ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నియమించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మండల ఆర్టిఐ ప్రెసిడెంట్ గా నన్ను నియమించినందుకు రాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు శక్తి వంచన లేకుండా 2025 సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లో విరివిగా తీసుకెళ్లి దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పిస్తానని ఆయన తెలిపారు

# కారుణ్య నియామక పత్రం అందజేసిన ఏరియాజీఎం



**రుద్రంపూర్, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు గురువారంన కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... మన సంస్థ సి ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో “09“ మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న కాలంలో వారి విద్యార్హత కు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ గౌస్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది, ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ గుత్తేదారు నుండి డబ్బులు రికవరీ చేయిస్తాం

**మిల్లర్లు కోత విధిస్తే సమాచారమివ్వండి...**

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

రైతుల సొమ్ముతో నిర్మించిన రైస్ మిల్ షెడ్డు కూలిపోయిన సంఘటనలో గుత్తేదారు నుండి డబ్బులు రికవరీ చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. గురువారం కుర్నవల్లి గ్రామంలో రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరు కాగా, నాయకులు అన్నెం కోటారెడ్డి, పోతురాజు కోటయ్య, కట్టా దుర్గారావు, దూళ్ళ జనార్ధన్, అయిలూరి రామిరెడ్డిలు రైతులకు మేలు జరగటం కోసం నాబార్డు నిధులతో రూ. 90 లక్షలకు పైగా నిధులు వెచ్చించి, రైస్ మిల్లు నిర్మించేందుకు షెడ్డు నిర్మించగా గాలి ధుమారానికి నేల రాలిందని, తక్షణమే మిల్ షెడ్డు నిర్మించిన వ్యక్తిపై చర్యలు తీసుకుని డబ్బులు రికవరీ





చేయాలని రైతులు కోరగా కలెక్టర్ కూలీ పోయిన షెడ్డు వద్దకు వెళ్ళి రైతులతో చర్చించారు. తక్షణమే నిర్మాణంపై విచారించి, గుత్తేదారుపై చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.



**ధాన్యాన్ని ఆరబట్టండి...**

రైతులు వేసవిలో పండించిన ధాన్యాన్ని మిషన్‌తో తూర్పారబట్టి సంబంధిత అధికారులు మిల్లులకు తరలిస్తారని, మిల్లర్లు కోత విధిస్తే తమకు సమాచారం ఇవ్వండని, మీరు మాత్రం ఎఫ్‌సిఐ నిబంధనల ప్రకారం పండిన పంట ను తూర్పారబట్టాలని, లేకుంటే నష్టపోతారని రైతులకు విజ్ఞప్తి చేశారు. తూర్పారబట్టినప్పటికీ మిల్లర్లు కోత విధిస్తే చర్యలు తీసుకుంటామని, రైతులు కూడా నిబంధనలు పాటించాలని కోరారు.

**-మండుటెండలో...**

మండుటెండలో కలెక్టర్ ద్విచక్ర వాహనంపై ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలివెళ్ళారు. మిల్లర్లు కోత విధిస్తున్నారని చెప్పడంతో స్వయంగా గ్రామానికి చెందిన యువకుడితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ద్విచక్ర వాహనంపై తరలివెళ్ళారు. రైతులు కూడా పండిన పంటను నాణ్యతతో మిల్లర్లకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓలు పాల్గొన్నారు.



# విద్యుత్‌శాఖ ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

**రఘునాథపాలెం ప్రభాతవార్త :**

ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై మరణించిన రఘునాథపాలెం మండలం పాపటపల్లికి చెందిన మిట్టపల్లి సాయి చరణ్ కుటుంబ సభ్యులకు గురువారం విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.5లక్షల విలువ గల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఆ శాఖ ఏడీ సమక్షంలో విద్యుత్ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం ఏడి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకుడు బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బాపనపల్లికి చెందిన పుజారి వెంకటనారాయణ, ఉప సర్పంచ్ పాపడపల్లికి చెందిన మాజీ సర్పంచ్ దుంప నగేష్, పాపడపల్లికి చెందిన ఆత్మ కమిటీ డైరెక్టర్ కొండపర్తి నాగేశ్వరావు, తగరం రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుండ పత్తి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం పేద రైతులకు వరం

**-ధరణి వల్ల పేద రైతులకు న్యాయం జరగలేదు**

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**-భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**ములకలపల్లి ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**

ధరణి పోర్టల్ వల్ల పేద రైతులకు న్యాయం జరగలేదని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ..జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తలెత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. ధరణి వల్ల పేద రైతులకు న్యాయం జరగలేదని కేవలం భూస్వాములకే లాభం జరిగిందన్నారు.ఇప్పుడు పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని



వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు వంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్‌డేట్ చేయనున్నట్లు చెప్పారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుళ్ల పుల్లారావు, ఎంపీడీఓ రేవతి, ఏడిఏ రవి కుమార్, ఏవో అరుణ్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,వివిధ పార్టీల మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..

**- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..**

**- జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల ద్వారా నిరంతరంగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని, అడవిని నమ్ముకుని ఉన్న ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి రక్తం అవసరమవుతుందని, కాబట్టి పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**-రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి**

**-భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని భద్రాచలం అసిస్టెంటు సూపరింటెండెంట్ విక్రాంత్ సింగ్ అన్నారు. గురువారం భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన



సందర్శించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ మాట్లాడుతూ ... ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న 357వ సారి రక్తం ఎక్కించుకుంటున్న టి. సంపత్, 285వ సారి రక్తం ఎక్కించుకుంటున్న జి. ఇందు, 369వ సారి రక్తం



ఎక్కించుకుంటున్న ఎన్.శివ కుమారి, 272వ సారి రక్తం ఎక్కించుకుంటున్న క్రాంతి కిరణ్‌లకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తరపున బట్టలు, పోషకా హారం అందించారు.అనంతరం ఐఆర్సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉందని, 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన ఆవశ్యకత కొంత మందికి ఉందని, తెలుపుతూ రక్తదాన శిబిరాలను నిత్యం నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ సుముఖత వ్యక్తం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ సభ్యులు తిప్పన సిద్దులు, డా.ఎ.చంద్ర ప్రసాద్, రొటేరియన్ అబ్రహం, వై. సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, వల్లంటి దేశప్ప, డా.వై. భాను ప్రసాద్, జి. భూపతిరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఎదగాలి

**-శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా శ్రీ చైతన్యోత్సవ్**



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 24, ప్రభాత వార్త:**
ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఎదగాలని, తల్లిదండ్రుల ఆశయాలను వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం పాటుపడాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో శ్రీ చైతన్యోత్సవ్ 2025 లో కళాశాల కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్యాషన్ షో, డాన్స్, మెహిందీ, షార్ట్ ఫిలిం, ట్రేజర్ హంట్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సి బి ఐ మాజీ జె డి లక్ష్మీనారాయణ , ప్రముఖ సింగర్ కృష్ణ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ శ్రీ చైతన్య కళాశాలలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య ఉత్సవ్ విద్యార్థుల ప్రతిభ పాట వాళ్ల ప్రదర్శించటం ద్వారా వారి ఉన్నతిని ప్రతిభను గుర్తించడానికి దోహద పడతాయి అన్నారు. ఈ ప్రతిభాపాటవాలు సమాజంలో జరిగే ఎటువంటి పరిస్థితులైన తట్టుకొని ఉత్తమ పౌరులుగా నిలబడవచ్చని సామాజిక మాధ్యమాలలో మంచిని గ్రహించి చెడును వదిలేయాలని సూచించారు. అబ్దుల్ కలాం స్ఫూర్తి ద్వారా శ్రీ చైతన్యలో చదివే మీరు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఉన్నత ఉద్యోగాలు సాధించి దేశ భవిష్యత్తుకు రూపకర్తలు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రస్థానం 25 సంవత్సరాలగా కొనసాగుతుందని ఇప్పటివరకు స్కూల్,



ఇంటర్మీడియట్ రంగంలో ఉన్న మేము ఇంజనీరింగ్ రంగంలో ప్రవేశించామని ఈ విద్య సంవత్సరంలోనే విద్యార్థులకు 100 శాతం ఉద్యోగాలు కల్పించామని, 26 లక్షల తో వార్షిక వేతనం ఇద్దరు విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ ప్రముఖ గాయకుడు కృష్ణ చైతన్య , డైరెక్టర్ డాక్టర్ రావుతేజ్ ,డీజీఎం చేతన్, అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ చిరంజీవి,శ్రీ కుమార్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎంలు బ్రహ్మం, ప్రకాష్,గోపాలకృష్ణ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




## పహల్గాం లో ఉగ్ర దాడి మానవత్వానికి మాయని మచ్చ

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధిఏప్రిల్ 24 :**



కాశ్మీర్లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడి మానవత్వానికి మాయని మచ్చ వంటిదని జమియత్ ఉలేమా ఏ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ , ముఫ్తీ జలాలుద్దీన్ లు పేర్కొన్నారు. కాశ్మీర్లో జరిగిన అమానవీయ ఉగ్రదాడినీ గురువారం ఒక ప్రకటన తీవ్రంగా ఖండించారు. అమాయక పౌరులను హతమార్చడం దారుణం , అమానుషం . జరిగిన మారణ హోమం తో దేశం తల్లడిల్లుతుంటే మరోవైపు కొందరు దీనిని మతం రంగు పూలమడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మతం ఉండదని ,ఏ మతం వారు చేసి నఇది ఖండ నియమని తెలిపారు. ఇస్లాం వ్యవస్థ ఇలాంటి చర్యలను ఏ మాత్రం ప్రోత్సహించదని స్పష్టం చేశారు. దివ్య ఖురాన్ లో, మహమ్మద్ ప్రవక్త ( స ) ప్రవచనాలలో గాని ప్రేమ, శాంతి ,సౌభ్రాతృత్వం కు మాత్రమే ప్రాముఖ్యత ఉందన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం సానుభూతి ప్రకటిస్తూ ,ఇలాంటి ఘాతుకానికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమయంలో శాంతి సామరస్యం కు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని పితవు పలికారు. శవాన్ని సైతం కాల్చే అధికారం ఇస్లాం ధర్మం అనుమతి ఇవ్వదు. అటువంటిది ప్రాణాలు ఉన్న వారిని చంపమని ఆ ధర్మం ఎ లా బోధించగలదని ప్రశ్నించారు. ప్రేమ , శాంతి , సామరస్యం , సౌభ్రా తత్వం ఇస్లాం మౌలిక సూత్రాలలో భాగమని , దివ్య ఖురాన్ లో , మహమ్మద్ ప్రవక్త ( స ) హదీస్లలో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు.

## 43వ డివిజన్‌లో అక్రమ నిర్మాణాల తొలగించిన మున్సిపల్ అధికారులు

**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 24 ప్రభాత వార్త:**



ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 43వ డివిజన్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం తొలగించారు. ఖమ్మం నగరపాలక సంస్థ నగర అభివృద్ధికి, సులభమైన రవాణా, ప్రజలకు భద్రత కల్పించేందుకు వరుసగా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో నగరపాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్‌లోని ప్రధాన రహదారిపై ప్రజా ప్రయాణానికి అడ్డంగా మారుతున్న అక్రమ దుకాణాలు, బోర్డులు, రాంపులు తదితర నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఈ నిర్మాణాల వల్ల సంబంధిత ప్రాంతంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతున్నందున దీనిని దృష్టిలో ఉంచుకొని టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో, ఖమ్మం నగరపాలక సంస్థ సిబ్బంది సహకారంతో ఆక్రమణలను తొలగించారు ఈ సందర్భంగా రహదారులపై అక్రమంగా నిర్మించిన రాంపులు, షెడ్లు, వ్యాపార బోట్లు మొదలైనవి తక్షణమే స్వయంగా తొలగించుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిస్తోంది. నగరాన్ని శుభ్రంగా, సురక్షితంగా మరియు ట్రాఫిక్ రహితంగా ఉంచేందుకు ప్రజల సహకారం అత్యవసరం. టౌన్ ప్లానింగ్ అధికారిని వసుంధర, టి పివోలు సతీష్, నరేష్, సంతోష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :**
ఖమ్మం పట్టణం టేకుల పల్లి కి చెందిన గడ్డం ధనుంజయ కి చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్షతో పాటు నిందితుడు పిర్యాదికి నష్టపరిహారం క్రింద చెక్కు లో ఉన్న డబ్బులు చెల్లించాలని ఖమ్మం రెండవ అధనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వై. బిందుప్రియా గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం ద్వారక నగర్ కుచెందిన పిర్యాది పెంట్యాల వాసు వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం డిసెంబర్ 25, 2016 నాడు 5,00,000 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరి నోటు వ్రాయించి ఇచ్చినాడు పిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని నిందితుడిని ఒత్తిడి చేయగాజూన్ 26, 2018నాడు ఐదు లక్షల రూపాయలకు చెక్కు జారి చేసినాడు . పిర్యాది తన బ్యాంక్ ఖాతాలో చెక్కు జమ చేయగా నిందితుని ఖాతా లో సరిపడ డబ్బులు లేకపోవడంతో చెక్కు తిరస్కరణ కు గురైనది. పిర్యాది తన న్యాయవాది అయిన మందడపు శ్రీనివాసరావు ద్వారా లీగల్ నోటిస్ జారీ చేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాది కారి నేరం నిందితుని పై ఋజువు కావండతో పైవిధంగా శిక్ష విదిస్తు తీర్పు చేపారు.

## యూత్ కాంగ్రెస్ కార్యవర్గానికి నేతల శుభాకాంక్షలు

**-యూత్ కాంగ్రెసుకు ఎల్లవేళలా సహకరిస్తాం**

**-డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :**



యూత్ కాంగ్రెస్కు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అన్ని విధాల సహకరిస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాళ్ళ దుర్గ ప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. యూత్ కాంగ్రెస్ అనేక పోరాటాల్లో ముందుండి యువతకు మేలు జరిగే విధంగా పనిచేస్తుందని ఇక ముందు కూడా అదే పద్ధతిలో పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా విజయం సాధించిన వేజండ్ల సాయి కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఉపాధ్యక్షులను అభినందించారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ యువతను రాజకీయాలలోకి తీసుకురావాలని , ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర లీది సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, యిజ్జగాని సత్యం, క్రాంతి, బెజ్జం గంగాధర్,రామకృష్ణ, జిల్లా మైనారిటీ కార్యదర్శి షఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతి హాస్పిటల్ కు ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపు

**-డాక్టర్ కేసోజ్ భారత్ బాబు కు అభినందనలు వెల్లువ**



**ఖమ్మం, ఏప్రిల్ 24, ప్రభాత వార్త :**
ఖమ్మం పట్టణం నెహ్రు నగర్ లోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపును పొందినట్లు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ కేసోజ్ భారత్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించామని పేర్కొన్నారు. అందరికీ అతితక్కువ ఫీజులుతో వైద్యం చేసినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అభినందిస్తూ ఐఎస్ఓ డైరెక్టర్ అభినందనలు తెలిపారని డాక్టర్ భరత్ బాబు తెలిపారు. నాణ్యత, నిజాయితీ నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్ భరత్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బసవయ్య చౌదరి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ కు మున్నేరు భూ నిర్వాసితుల వినతి

**ఖమ్మం ఏప్రిల్ 24, ప్రభాత వార్త:**



మున్నేరు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అల్లిక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్నేరు భూ నిర్వాసితులు తరలివచ్చి అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డిని కలిశారు. దశాబ్దల తరబడి నివాసం ఉంటున్న తమ ఇంటికి పరిహారం ఇవ్వకుండా, ఇంటి స్థలాలు కోల్పోతున్న కూడా వాటికి తగిన పరిహారం చెల్లించకుండా నోటీసులు ఇవ్వకుండా కాంక్రీట్ పనులు చేస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి మున్నేరు భూ నిర్వాసితులను ఆదుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అల్లిక వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కనీసం వరద బాధ్యతలను ఆదుకోలేని ప్రభుత్వం స్థిరాస్తి కోల్పోతున్న కూడా వారికి తగిన పరిహారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్నేరు భూ నిర్వాసితులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉగ్ర దాడి హేయమైన చర్య

**-బిజెపి నేత తాండ్ర వినోద్ రావు ఖండన**

**ఖమ్మం ఏప్రిల్ 24, ప్రభాత వార్త:**



జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం జిల్లాలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యాటకులు, హిందువులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండించారు. దాడిలో 28 మంది అమాయకుల ప్రాణాలు తీయడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు భారత ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఇలాంటి సమయంలో భారతీయులంతా ఐక్యంగా ఉండాలని అన్నారు. భారత పౌరులు ఎవరు అధైర్య పడకుండా ఉగ్రవాదంపై ముక్తకంఠంతో ఏకం కావాలన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపుతుందని అన్నారు.

## టీయూసీఐ జాతీయ కార్యదర్శి సంజయ్ సంఘ్వీ మృతి పట్ల సంతాపం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్24 :**

సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జాతీయ కార్యదర్శి కాంమ్రేడ్ సంజయ్ సంఘ్వీ మృతి పట్ల మణుగూరు డివిజన్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపథా), మణుగూరు ఏరియా టీయూసీఐ కమిటీల ఆధ్వర్యంలో గురువారం సంతాపం తెలిపారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్. మధుసుదన్‌రెడ్డి, పి. సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## మండలంలో గ్రామసభలు

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 24:**



పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ఎంపిడిఓ, ఎంపీవో ఆదేశాలతో మండల పరిధిలోని పంచాయతీలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలను నిర్వహించడం జరిగింది. గ్రామ సభలలో స్వచ్ఛభారత్ మిషన్ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా స్థానిక పంచాయతీలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చ నిర్వహించారు. గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రజోత్సవ సభను విజయవంతం చేయాలి



**ములకలపల్లి ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**

ఈ నెల 27వ తేదీన ఛలో వరంగల్ రజోత్సవ సభను విజయవంత చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు అధ్యక్షతన మండల స్థాయి సమావేశాన్ని మాదారం గ్రామంలో గురువారం మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశంలో చలో వరంగల్ రజతోత్సవ సభకు 27వ తారీకు వెళ్లే పార్టీ శ్రేణులను ప్రతి బస్సుకు నిర్ధారించిన పంచాయతీల నుండి 50 మందిని తర్లించాలని నిర్ణహించడం జరిగింది. అదేవిధంగా భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి వారిని సభా వేదిక వద్దకు తీసుకెళ్లి తిరిగి వచ్చేంతవరకు బాధ్యులను నిర్ధారించటంతో పాటు పలు అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మట్ల నాగమణి నాయకులు బండి కొమురయ్య, పుష్పాల చంద్రావు, తాండ్ర రాంబాబు, పుష్పాల హనుమంతు, సున్నం బాబురావు, సడియం పున్నమ్మ, గోలి రమణ, వాడే నాగరాజు, గంగవరపు సుధాకర్, భూక్య ధర్మ, తాటి రవి, ఊరబెట్టి వెంకన్న, కుంజ వెంకటేష్, పలగాని చెన్న, కుంజా రాంబాబు, బజ్జూరి కృష్ణ, ఇరప ప్రసాద్, మెచ్చ నాగేశ్వరావు, ఏసు పాక వెంకటేశ్వర్లు, పూరేటి నరసింహారావు, భూక్య నంద, శివయ్య, బన్నె లింగయ్య, నున్న నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**- కొండాపురం మైన్ మేనేజర్‌కు ఏఐటీయూసి నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 24 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం అండర్ గ్రౌండ్ మైన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ ఆధ్వర్యంలో గురువారం మైన్ మేనేజర్ పి. నర్సింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.వి. రామనర్సయ్య, ఆవుల నాగరాజు, ఆంతోనీకుమార్, రవికుమార్, నాగేశ్వరరావు, ఈశ్వర్‌రావు, అరుణ్‌కుమార్, జంపయ్య, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన టీబీజీకేఎస్ బ్రాంచినేత నాగెల్లి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్24 :**



తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు గురువారం గోదావరిఖనిలో నిర్వహించిన టీబీజీకేఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యాక్రమంలో భాగంగా ఆ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కుసాని వీరభద్రం, జి. రాజయ్య, మురళి కృష్ణ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లాలో ఆరబోసిన ధాన్యం కోనుగోలు చేయాలి

**- సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్24 :**



కల్లాలో ఆరబోసిన రైతుల ధాన్య కోనుగోలు చేయాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో కల్లాలో ఆరబోసిన ధాన్యంను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో కష్ట రైతులు పండించిన ధాన్యంను మధ్య దళారులు దోచుకుంటున్నారని, ప్రతి క్వింటాకు 6 నుంచి 8 కేజీల వరకు ధాన్యంను తీసుకుంటున్నారని, రైతులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. ఇటీవల కురుస్తున్న ఆకాల వర్షాలకు ధాన్యం తడవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, సనపకొండ శ్రీనివాసరెడ్డి, ఎస్. వెంకట్రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్24 :**



మణుగూరు మండల టీడీపీ కార్యాలయంలో ఆపార్టీ సభ్యుత్వ నమోదు కార్డులను మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ పార్టీ నాయకులు వట్టం నారాయణదొర, మల్లిడి లోకేష్‌రరావు, ఉప్పలపాటి రాంబాబు, రాజా, సత్యనారాయణ, పూర్ణ, జోన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బచ్చుల సుమేష్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, కమురున్నీసా బేగం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శాంతి ర్యాలీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్24 :**

జమ్మూకాశ్మీర్‌లో పౌరులపై జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో కొవ్వొత్తులతో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, ఎడ్ల శ్రీనివాస్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, బోశెట్టి రవి, గుర్ర సృజన్, బర్ల సురేష్, ఆవుల నర్సింహారావు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి కోల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యానికి డిమాండ్ నోటీసును అందజేసిన ఐఎఫ్టియు

ఇల్లెందు, అర్బన్, ఏప్రిల్ 24, ప్రభుతవార్త :

కెఓసి నుండి ఇల్లెందు సిహెచ్‌పికి బొగ్గు రవాణా చేస్తున్న కార్మికుల(డ్రైవర్లు, క్లీనర్ల) వేతనాలను పెంచాలని కోరుతూ గురువారం శ్రీదేవికోల్, ట్రాన్స్పోర్ట్, యాజమాన్యానికి ఐఎఫ్టియు అనుబంధం తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గురువారం సిహెచ్ పి లో గ్యారేజ్ వద్ద డిమాండ్ నోటీసును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మోటార్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి. మోహన్ రావు మాట్లాడుతూ గతంలో చేసుకున్న ఒప్పందం 2025 జనవరిలో ముగిసినందున పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా జీవో పైన 50 శాతం వేతనాలను పెంచి ఇవ్వాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విజయ్, బి.బాలు, పి.రమేష్, మోరే వెంకటేశ్వర్లు, చిరంజీవి, రామయ్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలిండియా ట్రైబల్ ఫోరం జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయండి

### - ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ

గుండాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

నేడు భద్రాచలం పట్టణంలో ఆదివాసి భవన్ లో జరిగే ఆలిండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని మండలంలోని యాపలగడ్డ గ్రామంలో జరిగిన గ్రూప్ మీటింగ్లో ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ న్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే పాలకులు భారతదేశపు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఆదివాసీల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కమ్యూనిస్టు విప్లవకారుల పోరాట ఫలితంగా1/70 యాక్ట్, పిసా చట్టం, 2005 అటవీ హక్కుల చట్టం అమల్లోకి వచ్చిన అవి కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఆదివాసీల హక్కుల సాధన కొరకు కొమరం భీమ్, బీర్సా ముండా, బాటన్న, కోటన్న, లింగన్నల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నేడు భద్రాచలం పట్టణం ఆదివాసి భవన్లో జరిగే ఏఐటిఎఫ్ జిల్లా స్థాయి సదస్సుకు ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరెం రామారావు, అరెం బాబు, పునెం రాములు, అరెం లక్ష్మీనరసు, అరెం నాగయ్య, కల్తీ పగడయ్య, దనసరి రవి తదితరులు పాల్గొన్నారు.







## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

ఇల్లందు, అర్బన్, ఏప్రిల్ 24, ప్రభుతవార్త :



ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు కోరారు. గురువారం ఇల్లందు పట్టణ, మండల పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఇంటి పార్టీ 25వ పండుగకు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ అనే పదాన్ని పలకడం నిషేధించిన సభ నుంచే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ గులాబీ పార్టీ అని, ఒకే ఒక్కడుగా పార్టీని స్థాపించి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు ఇది మా తెలంగాణ అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన నాయకుడు మన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అన్నారు. మాది తెలంగాణ అని చెప్పుకోవడంలో నాముషీ పడ్డ తెలంగాణ ప్రజలకు ఇది మా తెలంగాణ, మన తెలంగాణ అని సగర్వంగా గల్లా ఎత్తుకొని చెప్పుకునేలా చేసింది గులాబీ జెండా, గులాబీ అధినేత కేసిఆర్ అని పేర్కొన్నారు. రజతోత్సవ పండగకు ప్రతి ఇంటి నుండి గులాబీ దండులాగా కదిలి, ఊరు వాడ ఏకమై, ప్రతి వాడ వాడలో గులాబీ జెండాను ఎగురవేసి స్వచ్ఛందంగా కదలి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవి లాల్ నాయక్, పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్. రంగనాథ్, జాఫర్ హుస్సేన్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, అజ్మీరా బావు సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, మహమ్మద్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, రాచపల్లి శ్రీను, నారపక వసంతరావు, సర్దార్, సన రాజేష్, కడకంచి వీరస్వామి, కావేటి రమేష్, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, నెమలి నిఖిల్, సుందరగిరి శ్రీను, తోటకూర శ్రీకాంత్, వంగ సునీల్, రామ్ లాల్ పాసి, ములుగుండు ఉపేందర్, బజారు సత్యనారాయణ, వార రమేష్, దేరంగుల పోశం, యలమద్ది రవి, భూక్య సురేష్, పరికపెల్లి రవి, శనిగరపు శ్రీరామ్, వైకుంఠం, రవికాంత్, కొక్కు సరిత, మోటం శ్రీను, బొప్పి భాగ్యలక్ష్మి, పూదూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన నిలబడాలి..

### - ఐఎన్టియుసి సన్మానంలో ఎమ్మెల్యే కోరం..

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 24, ప్రభుతవార్త:



కార్మిక సంఘ నాయకులు ఎల్లప్పుడూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ, వారి పక్షాన నిలబడాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జెకె కాలనీలోని ఐ ఎన్ టియు సి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాడు స్వాతంత్ర సమయంలో అనేక త్యాగాలు చేసిందన్నారు. కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలను కాపాడుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. అయితే బిజెపి లాంటి పార్టీలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవమానకరంగా మాట్లాడిందన్నారు. బిఆర్. అంబేద్కర్ లేకుంటే అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. గత 10 సంవత్సరాలుగా దేశంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం ఏనాడు పేదల గురించి ఆలోచించ లేదన్నారు. కేవలం పెట్టుబడిదారులకే పనిచేసిందని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు, కార్మికులకు చేరవేయాల్సిన బాధ్యత ఐ ఎన్ టి యు సి నాయకులపై ఉందని తెలిపారు. గతంలో ఇల్లందు ఏరియాలోని స్ట్రట్ ఫిట్ మైన్ మూత పడే సమయంలో నాడు మూతపడకుండా కాపాడమన్నారు. ఇప్పుడు జెకె 5 ఓసి మూత పడనుండగా కార్మికులను బదిలీ కాకుండా కాపాడమన్నారు. జెకె 5 ఓసి విస్తరణ పూసపల్లి త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. కార్మికులందరూ ఇక్కడే ఉండే విధంగా చూస్తామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఐ ఎన్ టియు సి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.వెంకటేశ్వర్లు, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, రాకూరి బాబురావు, మాధవ్, నాగేశ్వరరావు, గోచికొండ సత్యనారాయణ, మహబూబ్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## ఖాళీ బిందెలతో సిపిఎం ధర్నా




ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:

గత నెల రోజులుగా సీపిఎం పార్టీ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మండల విజయ లక్ష్మి నగర్, తిలక్ నగర్ గ్రామ పంచాయితీ వార్డుల్లో ప్రజా సమస్యలను అధ్యయనం చేసి సామాజిక, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం గురువారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయాల ముందు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ గుమస్తా వంశీకి వినతి పత్రాలను విడివిడిగా సమర్పించారు. పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సుల్తానా అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు 6 గ్యారంటీ లను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుకు చిత్తశుద్ధి చూపక పోవడం లేదన్నారు.అడిగిన వారందరి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డు, త్రాగునీరు, కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పూసపల్లి ఓసీ ఎక్సటెన్షన్ పేరుతో అక్కడ ఇండ్ల నిర్మాణాన్ని, చిన్న చిన్న మరమత్తులు కూడా చేయకుండా సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఇక్కడి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. విజయలక్ష్మి నగర్ పూసపల్లి ఓసీ నిర్వాసితులకు 2013 భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని వారు కోరారు.తిలక్ నగర్, విజయ లక్ష్మి నగర్ పరిధి లోని అన్ని వార్డులకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని, డ్రైనేజీ పారిశుధ్య పనులు చేపట్టాలని, వీధి దీపాలు అమర్చాలని, కోతులు, కుక్కలు, పందులు, దోమల బెడద నివారించాలని, లాల్ మహ్మద్ నగర్ డేవలప్మెంట్ కాలనిలలో బొల్లి నగర్ బోరు నీరు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోపార్టీ మండల కమిటీ సభ్యులు, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్, మొలుగు శ్రీనివాస్, లకావత్ రోజా, నరేష్, గాజుల లీలా, అయ్యోరీ రామానుజ, జీడి బాలమ్మ, జాడి సారమ్మ, తార, షాహేద, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ మజ్దూర్లు ఇక జనరల్ అసిస్టెంట్స్

ఇల్లందు, అర్బన్,ఏప్రిల్ 24, ప్రభుతవార్త :



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇక నుంచి జనరల్ అసిస్టెంట్స్ గా మార్చడం జరిగిందని ఏరియా జియం వీసం. కృష్ణయ్య తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో కేటగిరి1 లో పనిచేసున్న జనరల్ మజ్దూర్స్ ను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా మారుస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారి చేసిందన్నారు. ఇల్లందు ఏరియాలో 190 జనరల్ మజ్దూర్లు ఉన్నారని పేర్కొన్నారు. కారుణ్య నియామకాల్లో ఉన్నత విద్యావంతులు సైతం తొలుత బదిలీ వర్కర్స్ గా ఎప్పికై ఏడాది తరువాత జనరల్ మజ్దూర్స్ గా గుర్తింపు పొందుతున్నారన్నారు. వీరికి సముచిత గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో జనరల్ మజ్దూర్స్ హోదాను జనరల్ అసిస్టెంట్ గా మార్చడం జరుగుతుందని తెలిపారు. జనరల్ మజ్దూర్ నుంచి జనరల్ అసిస్టెంట్స్ గా మారిన వారందరికి జియం శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌లో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి

**- పిఓడబ్ల్యు డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గమ్మ డిమాండ్**

**దమ్మపేట, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):**

హైదరాబాద్‌లో మే 7 నుండి 31 వరకూ జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఓడబ్ల్యు డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గమ్మ డిమాండ్ చేశారు. గురువారం మల్లారం కాలనీలో కోండ్రు లక్ష్మి, జుంజునూరి ముక్తేశ్వరి అధ్యక్షతన జరిగిన సభలో దుర్గమ్మ మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పట్ల అనుసరిస్తున్న విధానాలు కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూరే విధంగా మాస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఆడపిల్లలను వ్యాపార వస్తువుగా మార్చి కార్పొరేట్ కంపెనీలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. అందాల పోటీలు నిర్వహించి వందలకోట్లు డబ్బులు ఖర్చు చేసి తెలంగాణ ప్రతిష్ఠను పెంచుతామని చెప్పి దిగజారుస్తూ మహిళలను తీవ్రంగా అవమానిస్తున్నారి అన్నారు. ఆడపిల్లలను విలాస వస్తువుగా మార్చే ఈ అందాల పోటీలను రద్దుచేయాలని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు




ఇస్తామన్న నెలకు రూ.2500లు వెంటనే ఇవ్వాలని, రేషన్ దుకాణాలలో 14రకాల వస్తువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా తెల్లం బంగారమ్మ, ఉపాధ్యక్షులుగా చెన్నమ్మ, ప్రధాన కార్యదర్శిగా కోండ్రు లక్ష్మి, సహాయ కార్యదర్శిగా ముక్తేశ్వరి, కోశాధికారిగా ఊకే సరస్వతితో పాటు ఇతర కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సున్నం దుర్గమ్మ, గంగాధర నాగమణి, సత్యవతి, కాక మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్





**ఇల్లందు, అర్బన్, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త) :**

ఇల్లందు మండలంలోని రొంపేడు చెక్ పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. 60 వాహనాలు పట్టుకొని కాగితాలు చెక్ చేసి ఎలాంటి కాగితాలు లేని 5 ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగిందన్నారు. మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా, హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, బండి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. గుడుంబా వల్ల ఎంతో నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలను గుర్తించే డాగ్స్ తో ప్రతి కిరాణా దుకాణం, అనుమానస్పద స్థలాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. సమాజంలో రోజురోజుకు సైబర్ నేరగాళ్ళు సరికొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత మొక్కలు నాటడం అందరి బాధ్యత: అనిల్ కుమార్

**- పద్మశ్రీ వనజీవి దశదిన కార్యక్రమంలో..**

**సత్తుపల్లి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :**

పచ్చదనం పరిశుభ్రత పర్యావరణ రక్షణలో ప్రతి పౌరుడు క్రియాశీలక భాగస్వామ్యం పొందాలని స్వర్గీయ పద్మ శ్రీ ఖివనజీవి దరిపెల్లి రామయ్య ఆశించిన పర్యావరణ రక్షకు అందరం సహకరించిన వారం అవుతామని అఖిల భారత బిఎస్ఎన్ఎల్ ఓ బి సి అధ్యక్షులు తెలంగాణ కుమ్మర సంఘం880/2014 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ అన్నారు. గురువారం వనజీవి కుమ్మరి జాతి రత్నం స్వర్గీయపద్మశ్రీ వనజీవి రామయ్య దశదినకర్మ సందర్భంగా రామయ్య ఆశయమైన వృక్షో రక్షితః రక్షితః అనే నినాదాన్ని స్పూర్తిగా తీసుకొని నేడు తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కాకుళారం కృష్ణ నిర్వహణలో స్థానిక లక్ష్మీ నగర్ అత్తాపూర్ జిఖిహెచ్ఖిఎంఖిసి పార్క్ ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది.అత్తాపూర్ యోగ సెంటర్ గురువు బి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ మొక్కల్ని కాపాడండి అవి మనల్ని బతికిస్తాయన్న రామయ్య వాక్యాన్ని స్పూర్తిగా తీసుకొని చెట్ల పెంపకంలో పౌర సమాజం భాగస్వాములు కావాలి అన్నారు. అత్తాపూర్ యోగా సెంటర్ ఖిఎ బి ఖిసిఖి లాఫింగ్ క్లబ్‌ఖికో కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ వర్షాలు కురవాలంటే పవనాలు రావాలంటే చెట్లే శరణ్యం అనే వాస్తవాన్ని గుర్తించి సామాజిక వనాల పెంపకం సామాజిక బాధ్యత అన్నారు. తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 ఖితెలంగాణ ఎకనామిక్ ఫోరం ఖిరాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ నా దారి పర్యావరణ దారి అనే నైజాన్ని ఒంట బట్టించుకొని రామయ్య జీవితాంతం పర్యావరణ



రక్షణలో సమరం సాగించాడని యువత వారి ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అన్నారు. రాష్ట్ర వినియోదారుల కౌన్సిల్ ఉపాధ్యక్షులుఖి అత్తపూర్ యోగా సెంటర్ మహిళా విభాగం కన్వీనర్ ఎం ఖిప్రభాకర్‌ఖి గాయత్రి సుధాకర్ మాట్లాడుతూతారుగుతున్న అడవులు పర్యావర ణపరంగా వస్తున్న విపత్తులను ఎదుర్కోవాలి అంటే ప్రకృతి పర్యావరణ రక్షణలో సమాజం సంపూర్ణ భాగస్వాములు కావాలి అన్నారు. తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాకులారం కృష్ణ మాట్లాడుతూ ప్రకృతి పరంగా తలెత్తుతున్న పరిణామాలు ఎదుర్కోవాలంటే హరిత హారాన్ని ఉద్యమంగా చేపట్టాలి అన్నారు. అనంతరంపద్మశ్రీ ఖివనజీవి రామయ్య మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. పర్యావరణ రక్షణకు పాటుపడుదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలికి మూర్తి ఖిఎంఖి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో కార్మికుల ఇక్కట్లు

**రుద్రంపూర్, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):**

రుద్రంపూర్ లోని సింగరేణి రైల్వే లైన్ పనులను కేఎస్ఆర్ కన్స్ట్రక్షన్ వాళ్ళు నిర్వహించడం జరుగుతుంది. రైల్వే ట్రాక్ పనుల్లో భాగంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. రుద్రంపూర్ నుండి ఏరియా జీఎం ఆఫీస్ వెళ్లేదారిలో సెక్యూరిటీ గార్డ్ గాని. బారికేడ్లు. గాలిదుమ్ముకి చిరిగి పోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆదారిలో ఏ వెహికల్ వచ్చిన గోతిలో పడిపోయే ప్రమాదం జరిగేఅవకాశం ఉందని. పలుమార్లు ప్రజలు హెచ్చరించారు. అయినా సంబంధించిన అధికారులు. పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.




# ఇంటర్ ఫలితాల్లో తిరుమలకుంట విద్యార్థుల ప్రతిభ

**- ఘనంగా సత్కరించిన గ్రామస్థులు**



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):**

తాజాగా విడుదల కాబడిన ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలలో మండల పరిధిలోని తిరుమలకుంట విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో గ్రామస్తులు వారిని అభినందిస్తున్న గురువారం ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన జుజ్జూరి పోతురాజు-మంగ దంపతుల కుమార్తె సాయి పద్మ ఎంపిసిలో 987/100 మార్కులు సాధించి కళాశాల ఫస్ట్ వచ్చింది. అదే విధంగా బొల్లుకొండ చెన్నారావు-సావిత్రి దంపతుల కుమారుడు లీలా వరప్రసాద్ ఇంటర్ ప్రథమ సంవత్సరం సిఇసిలో 477/500ల మార్కులు సాధించి కళాశాల ఫస్ట్ వచ్చాడు. దీంతో ఇరువురిని అభినందిస్తూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శీమకుర్తి శ్రీను, కొత్తపల్లి సీతారాములు, బొల్లుకొండ చెన్నారావు, పల్లెల రామలక్ష్మయ్య, బొడ్డు సత్తిబాబు, కోసూరి నాగు, తరుణ్, రాము, ఏసు, కొమరయ్య, చెన్నకేశవులు, మోదుంపురపు నాగు, కొనకళ్ళ శ్రీను, వెంకన్నబాబు, ఆర్ఎంపి గణేష్, చిట్టిబాబు, వాణి, పల్లెల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులు 16 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 16 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు గురువారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా తొమ్మిది మందిని ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు.పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ కే. సుమన్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఏడుగురు వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేటివ్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

# రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- కేంద్రాల్లో రైతులు విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర, బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రజా పాలన సర్కారు లక్ష్యం
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:





రైతులకు అందుబాటు లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిం దని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బానోత్ రాంబాబు తెలిపారు. రైతులు రబీలో సాగుచేసిన వరి ధాన్యమును కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ను పొందాలని కోరారు. మండల కేంద్రమైన కామేపల్లి లో సొసైటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువా రం వారు ప్రారంభించారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్య క్షతన జరిగిన సభలో ప్రసంగిం చారు. రైతుల అభివృద్ధి, సంక్షే మమే ప్రజా పాలన ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అన్నారు. రైతే రాజు అన్నారు. రైతులు బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని కోరారు. రైతులు ఆరుగాలం కట్టించి పండించిన పంటలకు తగిన మద్దతు ధరను ప్రభుత్వం అందజేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని, బోనస్ ను వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీం దర్, ఏవో బి.తారా దేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోత్ గబ్రు నాయక్, మాలోత్ బావ్ సింగ్, సి ఈ వో గాదె నాగయ్య, ఆత్మ కమిటీ మండల చైర్మన్ అజ్మీర చిన్ని, డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనా రాయణ, ఆర్ఐ సక్రు నాయక్, ఏఈవో బి.శ్రీ కన్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, అజ్మీర రాందాస్ నాయక్, భూక్య సుమన్ నాయక్, డైరెక్టర్ లు దేవుండ్ల యాదగిరి, బట్టు పెంటియా, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శ్రీను, బుచ్చయ్య, వల్లభనేని అశోక్, భూక్య సీతారాములు, సొసైటీ కార్యాలయం సిబ్బంది గాదె కృష్ణ, యన్నమాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సదస్సును జయప్రదం చేయండి

- మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొనాలి
- ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్

కారేపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త :



రాష్ట్ర ఉద్యోగ జేఏసీ తలపెట్టినటువంటి ఉద్యోగ సదస్సు లో భాగంగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మంలోనే నూతన కలెక్టరేట్ భవనం నుండి టీఎన్జీవో ఫంక్షనల్ వరకు జరిగే మోటార్ సైకిల్ ర్యాలీ తెలంగాణ ఉద్యోగ ఖమ్మం జిల్లా కోకన్వీనర్ మండల రవీంద్ర ప్రసాద్ కోరారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గురువారం మాట్లాడుతూ బకాయిలను పి ఆర్ సి నివేదికనతక్షణం అమలు చేయాలన్నారు. జీతాల సవరణ కోసం 50 ఫిట్మెంట్ ప్రకటించాలని పెండింగ్లో ఉన్న వైద్య బిల్లులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. జిపిఎఫ్ ఋణాలను త్వరగా మంజూరు చేయాలి మరియు పెండింగ్ బకాయిలను క్లియర్ చేయడంతో పాటు సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారుఓల్డ్ పెన్షన్ స్కీమ్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (దిశిళీ) రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ను పునరుద్ధరించాలని కోరారు. ఈకుబేర్ వ్యవస్థ రద్దు:బిల్లుల క్లియరెన్స్ కోసం ట్రెజరీ విభాగం ద్వారా సాంప్రదాయ విధానాన్ని పున ప్రారంభించాలని సూచించారు. ఉద్యోగులకు గౌరవంఆర్థిక భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారుఉద్యోగుల కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో సురేందర్ పర్యవేక్షకులు రమేష్ పంచాయతీ కార్యదర్శులు సంఘ మండల అధ్యక్ష కార్యదర్శులు నెహ్రూ హరి అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వివాహం, శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:





కామేపల్లి మండలం బండిపా డు గ్రామానికి చెందిన చల్లా రవీందర్ కళావతి కుమారుడు కార్తీక్ చిత్ర లేఖ ల ఆదర్శ వివాహం స్థానిక శివాలయంలో గురువారం జరగగా వివాహ విందు కార్యక్రమంలో, కామేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం మరియమ్మ దంపతుల కూతురు చి.మానస వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు పండితాపురం గ్రామాని కి చెందిన కె.నాగులు మంగమ్మ ల కుమారుడైన వీరబాబు మహేశ్వరిల వివాహం జరగగా వివాహ రిసెప్షన్ లో కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన దారణ లక్ష్మీనారాయణ పద్మల కుమారుడు చి. సాద్వి, చి. రాజశ్రీ లకు జరిగిన వోణి, పంచ కట్టు వేడుకలలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని, పంచ కట్టు వేడుక జరుపుకున్న చిరంజీవు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ ణ, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, భూక్య నాగేంద్రబా బు, పాటిబండ్ల ప్రసాద్, చిలమ ర్తి ఉపేందర్, రామచంద్రు, బత్తుల వీరబాబు, మొగిలి శ్రీను , బండి నాగరాజు, జన్నారపు లింగయ్య, మంజల రామకృష్ణ, బత్తుల రాంబాబు, బావ్ సింగ్, రమేష్ సొందు, గుగులోతు మంజ, గుగులోతు కిషన్, గుగులోతు పంతులు, బానోతు తులిశ్య, గుగులోతు లచ్చిరాం, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు

- సమన్వయంతో పని చేయండి
- పథకాలకు విస్తృత ప్రచారం ఇవ్వాలి
- గీత దాటితే ఉపేక్షించేది లేదు: వైరా ఎమ్మెల్యే

కారేపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:



అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కమిటీలు నిర్ణయం తీసుకోవాలని రాజకీయాల కతీతంగా తమ బాధ్యత నెరవేర్చాలని గీత దాటితే ఉపేక్షించేది లేదని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హెచ్చరించారు మండల కాంగ్రెస్ నేతలు ప్రముఖ నాయకులతో జిన్నింగ్ మిల్లులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో పారదర్శకంగా ఉండాలని ప్రతిపక్షాలు వేలెత్తి చూపే అవకాశం కల్పించకూడదని నాయకులకు సున్నితంగా హెచ్చరించారు. నేతలు గ్రూపులకు అతీతంగా సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు చేపట్టాలని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా చేపట్టాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామ కమిటీలు చేపట్టాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థుల గెలుప పై దృష్టి సారించాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ వికాస పథకం నిరంతర ప్రక్రియల కొనసాగుతుందని తెలిపారు.

## కామ్రేడ్ సంజయ్ సింఘ్వీ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు

తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

టియుసిఐ తల్లాడ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింఘ్వీ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు అని టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలో గురువారం సింగ్వి చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ కామ్రేడ్ సంజయ్ మృతి పార్టీకి, మన దేశ విప్లవ కమ్యూనిస్టు ఉద్యమానికి అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర నష్టం అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళటానికి కార్మిక వర్గం కృషిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచి కమిటి నాయకులు డి. రమణ, ఉపేందర్, నాయక్, పీర్‌సాహెబ్ బాబు, కన్నయ్య తదితరులున్నారు.



## ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు...

**- దేశంలో అశాంతి సృష్టిస్తున్న ఉగ్రవాదులు...**

**- తీవ్రంగా ఖండిస్తున్న బీజేపీ..**

**- పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాచినేని**



**సత్తుపల్లి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త :**

జమ్మూ కాశ్మీర్ లో టూరిస్టులపై దొంగ చాటుకు దెబ్బ కొట్టిన ఉగ్రవాదులను సహించే ప్రసక్తే లేదని ఉగ్రవాద చర్య దేశాన్ని ఉక్కిరి, బిక్కిరి చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, క్రమ శిక్షణ సంఘం చైర్మన్ మాచినేని ధర్మారావు ఆందోళన వ్యక్తం చేశారు.. గురువారం పార్టీ డివిజన్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఉగ్రవాద చర్యకు పాల్పడ్డ ఏ ఒక్కరినీ విడిచేది లేదన్నారు. దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో నక్సలీజాన్ని మట్టు పెట్టిస్తున్న నేపథ్యంలో దానికి పర్యాసానంగా ఉగ్రవాదులు ఈ విధంగా విరుచుకుపడుతున్నట్లుగా ఆందోళన వ్యక్తం చేశారు. 370 ఆర్టికల్ ఏర్పడిన తర్వాత గడిచిన మూడేళ్లగా జమ్మూ కాశ్మీరు మంచి టూరిజం ప్రదేశంగా ఏర్పడిందని, కోటి 7 లక్షల మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని ఉపయోగించుకున్నారని, 137 సినిమాలు తీసిన చరిత్ర కూడా ఉందని ధర్మారావు పేర్కొన్నారు.. ఇలాంటి ప్రాంతంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన ధమన కాండ దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరిలో పడవేసిందన్నారు.. కులాలు మతాలకు అతీతంగా ప్రజలంతా ముక్తకంఠంతో ఈ చర్యను ఖండించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వడగళ్ల వాన వల్ల ఎంతోమంది రైతులు దెబ్బతింటుంటే నష్ట చర్యలు చేపట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఆరోపించారు.. ఉగ్రవాద చెరుకు నిరసనగా పెద్ద ఎత్తున శాంతి ర్యాలీలు నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు.. 26న సత్తుపల్లి బంద్ పిలుపు.. జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు నిరసనగా ఈనెల 26న సత్తుపల్లి పట్టణ బంద్ నిర్వహిస్తున్నట్లుగా జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర తెలిపారు.. కులాలు, మతాలకు అతీతంగా విజయవంతం చేయాలని కోరారు.. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, సుబ్బారావు, నాగేశ్వరరావు, వసంతరావు, కార్తీక్, భాస్కర్ని వీరంరాజు, పాలడుగు శ్రీనివాస్, మున్నా మిత్రా, మట్టా ప్రసాద్, విజయ్, పర్స రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ...

**- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు...**



**సత్తుపల్లి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త :**

జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లో నరరూప రాక్షసులు పాకిస్థాన్ ఉగ్రమూకలు పర్యాటక యాత్రికులపై సృష్టించిన మారణకాండ ను నిరసిస్తూ.... సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టాదయానంద విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో గురువారం రాత్రి సత్తుపల్లిలో సర్వ మతాల వారితో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జై భారత్.. జై జై భారత్ ... హిందూ ముస్లిం... క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ మూడు రంగుల జాతీయ జెండా చేబుని వందలాదిమంది ప్రజలు పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత సెంటర్, కల్పతరువు సెంటర్, శ్రీ బాలాజీ టాకీస్ సెంటర్, బోసు బొమ్మ సెంటర్ ,బోసు బొమ్మ రింగ్ సెంటర్ వరకూ భారీ ర్యాలీ సాగింది. ఈ సమైక్యత ర్యాలీని ఉద్దేశించి సర్వ మతాలు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ దేశంలో మతకల్లోలాలు సృష్టించాలని, దేశ సార్వభౌన్నోత్యాన్ని దెబ్బతీయాలని, దేశాన్ని ముక్కలు చేయాలని పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని వారి ఆటలు సాగవని తమంతా భాయ్ భాయ్ అంటూ జీవనం సాగిస్తామని జమ్మూ కాశ్మీర్లో మారణ హోమం సృష్టించిన ఉగ్ర మూక్కలను తక్షణమే బంధించి ఈ మారణ హోమానికి కారణమైన వారిని వారి వెనకాల ఉన్న వారిని శిక్షించాలని ఏకకంఠంతో రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు కోరారు. ఈ ర్యాలీలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు గాదె చెన్నారావు పార్టీ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, తోట సుజలా రాణి,దూదిపాల రాంబాబు, కమల్ పాషా, ఎస్ కే హకీమ్, ఎస్కే ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి

**కల్లూరు, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త:**



కల్లూరులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణం ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల ఎస్సై హరిత, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపిఎం, బి.రాంబాబు, షుగర్ క్రేన్ అధ్యక్షులు కాస్తాల నరేంద్ర, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యంబాబు, యువ నాయకులు ఆలకుంట నరసింహారావు, దరావత్ మోహన్ నాయక్, నల్లగట్ల పుల్లయ్య, పెద్దబోయిన నరసింహారావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, పొన్నూరు వెంకటేశ్వరరావు, బానోత్ పంతులు నాయక్, తాండు రాములు, పసుపులేటి శ్రీనివాసరావు, జక్కు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ టీ షాప్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కల్లూరు, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త:**

కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ హాస్పటల్ ఎదురుగా తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్ఠాత్మక చేపట్టిన "స్త్రీ టీ" షాప్ లను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, కల్లూరు ఎస్సై హరిత, కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఏపీఎం బి.రాంబాబు, సీసీలు, షుగర్ క్రేన్ అధ్యక్షులు కాస్తాల నరేంద్ర, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యం బాబు, పెద్దబోయిన నరసింహారావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, నల్లగట్ల పుల్లయ్య, ఆళ్లకుంట నరసింహారావు, ధరావత్ మోహన్ నాయక్, దేవరపల్లి వెంకటేశ్వర్లరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..






## రాఘవ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేత ధర్మారావు...

**సత్తుపల్లి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కృష్ణాపురం గ్రామంలో ఆయ న. దశ దిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ మాచినేని ధర్మారావు హాజరై రాఘవ రావు తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించే వారికి ధర్మారావు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, నున్నా రవి ,నంబూరు రామలింగేశ్వర రావు ,సీనియర్ నాయకులు మందనపు సుబ్బారావు ,మేకల నాగేంద్ర ,సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్,మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,వీరం రాజు, మట్టా ప్రసాద్, మున్న మిత్రా, పర్స రాంబాబు,పట్టణ అధ్యక్షులు విజయ్,శివ,నరేష్, సిహెచ్ వసంతరావు,నియోజకవర్గ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.

## పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు.. నినాదం సమాజ విధానం కావాలి...

**- పద్మశ్రీ వనజీవి రామయ్య దశదినకర్మలో మొక్క నాటిన ప్రభాకర్...**

**సత్తుపల్లి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త:**



కుమ్మర జాతి రత్నం కోటి మొక్కల నాటిన పకృతి వనజీవి పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య దశ దిన కర్మలు సందర్భంగా గురువారం తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ కోశాధికారి నమలికొండ ప్రభాకర్ ఆయన జ్ఞాపకార్థం తన ఇంటి ఆవరణలో పచ్చని మొక్క నాటి ఆదర్శవంతంగా నిలిచారు. పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయమైన వృక్షో రక్షతిః రక్షితః అన్న నినాదాన్ని మొక్కను నాటి జీవకోటికి ప్రాణవాయువు ప్రదాతగా నిలిచే చెట్లను పెంచడం ద్వారా పచ్చదనాన్ని పర్యావరణాన్ని పరిరక్షించే సామాజిక యజ్ఞములో సమాజం సంపూర్ణ భాగస్వాములు కావాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. పౌరసమాజం స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయాల సాధనకు కృషి చెయ్యా లని కోరారు . చెట్లు ప్రగతికి మెట్లు అన్నది నినాదం కాకుండా వ్యక్తి సమాజ విధానం కావాలని నమిల కొండ ప్రభాకర్ పిలుపు నిచ్చారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా
- ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పని పథకాన్ని కొనసాగించాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్




ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:

ఏదులాపురం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో సర్వే చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెళ్తామని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా అన్నారు. గురువారం గిరి ప్రసాద్ భవన్ లో ఏదులాపురం మున్సిపాలిటీ సిపిఐ కౌన్సిల్ సమావేశాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మోలానా మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో పేదలు గూడు లేక అవస్థలు పడుతున్నారన్నారు. అంతేకాకుండా ఒకటి రెండు, గదులలో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి అన్నారు. అలాగే కిరాయి ఇళ్లల్లో ఉంటూ ఆర్థిక భారంతో సతమతం అవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించాల్సిందిగా కోరారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు దండి సురేష్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ నేపథ్యంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కోల్పోవడంతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇందులో భాగంగా పలువురు సిపిఐ కార్యకర్తలు మాట్లాడుతూ... సిపిఐ కాంగ్రెస్ పొత్తు ధర్మాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు పాటించడం లేదని సభ దృష్టి కి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, పగిళ్ల వీరభద్రం, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు, బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గిరిజన సంఘం నాయకులు పాల్తియా శ్రీను, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, నేతలు, కార్యకర్తలు, యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూసమస్యలు శాశ్వితంగా పరిష్కారం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వెల్లడి
- సాదా బైనామా ధరఖాస్తుల పరిష్కారానికి అవకాశం
- జిపిఎస్ సాంకేతిక యంత్రాలతో భూముల సర్వే



నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టంతో భూసమస్యలు శాశ్వితంగా పరిష్కారమౌతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వెల్లడించారు. భూముల సమస్య పరిష్కారం కోసం భూమి వివరాలు తెలిపే భూదార్ నెంబర్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన చెప్పారు. గురువారం ముజ్జుగూడెం గ్రామం లోని రైతువేదిక నందు నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 రెవెన్యూ సదస్సులో ముఖ్యఅతిధి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ భూమి స్వభావం, కొలతలు, ఎక్కడ ఉంది తెలితేనే భూసమస్యల పరిష్కారం సాధ్యమౌతుందని, వాటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం భూ భారతి చట్టంను ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. 1910 నుంచి 1930 వరకు నైజాం కాలంలో భూసర్వే జరిగిందని ఆయన అన్నారు. జిపిఎస్ సాంకేతికతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతి గ్రామానికి సర్వేయర్‌లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని ఆయన చెప్పారు. భూమి కొలతలు ఎక్కడ ఉన్నాయో తెలిసిన తర్వాత యాజమాన్యపు హక్కు తేల్చాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో దాదాపు లక్షకు పైగా సాదా బైనామా ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీరికి పట్టాలు అందించేందుకు భూ భారతి చట్టంలో సౌలభ్యం కల్పించామని ఆయన చెప్పారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పని సరిగా కుటుంబ సభ్యులందరికి నోటీసులు జారీ చేయాలని, తర్వాత మాత్రమే భూహక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని ఆయన చెప్పారు. దీని వలన వివాదాలకు తావు లేకుండా ఉంటుందని ఆయన చెప్పారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారుల పై బాధ్యత పెట్టారని ఆయన చెప్పారు. భూహక్కుల రికార్డు మ్యూటేషన్ ధరఖాస్తులకు 30రోజులలోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో ధరఖాస్తు ఆటోమేటిక్‌గా ఆమోదం పొందుతుందని ఆయన తెలిపారు. భూ భారతి చట్టం పై తెలంగాణ రైతు సంక్షేమ సంఘం సభ్యులు, అడ్వకేట్ సునీల్ మాట్లాడుతూ తెల్లకాగితాలపై కొనుగోలు చేసిన సాదా బైనామా భూములు పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న ధరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హైకోర్టు స్టే విధించిందన్నారు. దాదాపు 9లక్షల 24వేల పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6క్రింద ఆర్‌డిఓలకు బాధ్యతలు అప్పగించారని ఆయన చెప్పారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం పహణీ రాసి పెట్టాలని అన్నారు. ధరణి పాస్ పుస్తకాలు ఉంటే నూతన చట్టం ప్రకారం కొత్త పాస్‌పుస్తకం తెచ్చుకోవాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఆర్‌డిఓ నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అదజారి రమేష్, వ్యవసాయశాఖ సంచాలకులు సరిత, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిడివో యం.యర్రయ్య, మండల వ్యవసాయ అధికారిణి ఎం.రాధ, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి ధరఖాస్తులు చేసుకోండి

- ఎస్డీసి పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడి



నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

భూసమస్యల శాశ్విత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టంను అమలులోకి తెచ్చిందని, గ్రామాలలో చేపడుతున్న రెవెన్యూ సదస్సులలో భూసమస్యల పరిష్కారానికి ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని ఎస్డీసి పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడించారు. గురువారం కట్టుకాచారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఆమె తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భూసమస్యలకు సంబంధించి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిష్టర్లను, ధరఖాస్తుదారులకు ఇస్తున్న రసీదులు, ఏయే సమస్యలపై ధరఖాస్తులు వస్తున్నాయనేది ఆమె పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి ధరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలను ఆమె అడిగి తెలుసుకుని భూ భారతి చట్టం పై అవగాహన కల్పించారు. కట్టుకాచారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి 72 ధరఖాస్తులు అధికారులు స్వీకరించి రసీదులు అందచేసారు. ఈ తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ..



కూసుమంచి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :

కాశ్మీర్లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం మండల ప్రజల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చెన్న మోహన్ సారథ్యం వహించారు. ఈ సందర్భంగా వారు కూసుమంచి మండల కేంద్రంలో కొవ్వొత్తులతో, జాతీయజెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు హిందువుల పట్ల పాశవికంగా వ్యవహరించారని, మతం అడిగి మరీ కాల్చి చంపారని అన్నారు. ఇలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం దారుణమన్నారు. ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న దేశాలపై ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. అనంతరం దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పోశం నాగార్జున, చౌడవరపు రమేష్, వీరెల్లి వెంకన్న, కాగేంద్రనాథ్, అర్వపల్లి వెంకటేశ్వర్లు, కొత్తూరు కిషోర్, కూరపాటి నరేష్, భాస్కర్, అడప శివ, గడిపల్లి గంగాధర్, బారి సురేష్, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన రిపోర్టర్‌కు ఆర్థిక సాయం



కూసుమంచి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలో జర్నలిస్ట్ గా పని చేస్తున్న బోడియతండాకు చెందిన భూక్యా రాజేష్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, సహచర జర్నలిస్ట్ లు గురువారం రాజేష్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెకోడు తండా వెళ్లి పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదం జరిగిన తీరు, అందుతున్న చికిత్స గురించి వాకబు చేశారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కొండా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన రోజు తాను, రాజేష్ కలిసే ఉన్నామని, తననుంచి విడిపోయిన కొద్దిసేపటికే ప్రమాదం జరిగిందని విధిరాతను ఎవరూ తప్పించలేరనే మాట తన మిత్రునికి, తనకే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజేష్ త్వరగా కోలుకుని తమలో ఒకడిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారితో పాటు మండల కాంగ్రెస్ నాయకుడు కంచర్ల జీవన్ రెడ్డి రాజేష్ ను పరామర్శించారు. ఆర్థిక సహాయం అందించిన మిత్రులకు రాజేష్, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# సీతమ్మసాగర్‌పై రూ.53కోట్ల జరిమానా

**పర్యావరణ మంత్రిత్వశాఖ సభ్యుల ప్రతిపాదన**

**ఎన్‌జిటి ఉత్తర్వుల నేపథ్యంలో ఆసక్తికర పరిణామం**

**తక్షణం చెల్లించాలని ఆదేశం**


**ఈ నిధితో ఎకోబ్యాలెన్సింగ్ పునరుద్ధరించాలి**

**అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన ఫలితం**

**అటవీభూమి మళ్ళింపునకు దరఖాస్తు చేయాలని సూచన**

**అంటే నేటిదాకా ఈ ప్రక్రియే జరగలేదా**

**కట్టడాలు ఆపమన్నాక కూడా ఉల్లంఘన**



అశ్వారావుపేట-ప్రభాతవార్త

పర్యావరణ అనుమతులేవీ లేకుండానే "సీతమ్మసాగర్ బహుళార్ధక సాధక" ప్రాజెక్ట్ పనులు మొదలెట్టి.,ప్రకృతికి-జీవులకు మధ్యనుండే సహజసిద్ధ ఆరోగ్యకర వాతావరణానికి (ఎకొలాజికల్ ఎఫెక్ట్స్) విఘాతం కలిగించినందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు రూ.53.41 కోట్ల నష్టపరిహారాన్ని చెల్లించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఓ ప్రముఖ జాతీయ దినపత్రిక ఈ తాజా విషయాన్ని వెల్లడించడంతో., సీతారామాలిఫ్ట్-సీతమ్మసాగర్ ల ప్రగతికి అవరోధాలు రాను రానూ పెరుగుతున్నాయి తప్ప, మంచిరోజులు కనుచూపులో కనిపించే పరిస్థితి లేదనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇప్పటిదాకా అసలేవిధమైన అనుమతులూ తీసుకోకుండానే ఈరెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టలను గత బిఆర్ఎస్ సర్కార్ మొదలెట్టేసిందని, సాక్షాత్తూ ప్రస్తుత ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ బహిరంగంగానే ఈమధ్య పత్రికల్లో ప్రకటించిన విషయం గుర్తుండే ఉంటుంది. రోజురోజుకూ సమస్యలు అనేకం బయటపడుతున్నాయి. ఈ క్రమంలోనే ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. డబ్బు ఎంత అనేది ప్రధానం కాదు. కేంద్ర ప్రభుత్వ సంస్థలనుంచి జరిమానాలు విధించుకోవడం అప్రదిష్ట కాదా. ఇప్పుడు ఇదే సమాజం ముక్కున వేలేయించే చర్చ.

### కేంద్ర ప్రభుత్వం విధించిన జరిమానా

అటవీ పర్యావరణ అనుమతులేవీ తీసుకోకుండానే సీతమ్మసాగర్ బరేజ్ పనులు మొదలెట్టినందున ఇద్దరు సభ్యుల కమిటీ.. పైన పేర్కొన్న నష్టపరిహారాన్ని తెలంగాణా మీద విధించింది. ఇదే అంశంపై తెల్లం నరేష్ అనే గిరిజన పౌరుడు గ్రీన్‌ట్రిబ్యునల్-చెన్నయ్ బెంచ్‌లో 2023 మొదట్లో కేసువేయడం, దీంతో ఆ నిర్మాణాలను ఆపాలని ట్రిబ్యునల్ ఆదేవాలివ్వడం..,ఇదంతా ప్రభాతవార్త ఆరోజుల్లో ఎప్పటికప్పుడు ప్రజలముందుంచిన విషయం విదితమే. ఐతే ఎన్‌జిటి ఆదేశాల పరంపరలో 2023 జనవరిలో కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నియమించబడిన ఇద్దరు సభ్యులు కమిటీ, ఈ విషయంమీద అధ్యయనం చేసి.,ఇదే నెల్లో "సీతమ్మసాగర్ బరేజ్" పనులు తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. కానీ 23.03.2023 దాకా (మరో నెలన్నర) నాటి ఇరిగేషన్ ఇంజనీర్లు యదేచ్ఛగా ఉత్తర్వులు ఉల్లంఘించి పనులు సాగించినట్లు గుర్తించి, అటవీ అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టినందున పర్యావరణానికి విఘాతం కలిగిందని నిర్ధారించారు. అందుకనే ఈ నష్టపరిహారానికి ఆదేశిస్తూ.,దెబ్బతిన్న పర్యావరణ సమతుల్యానికి ఈ నిధిని ఖర్చుచేయాలని చెప్పడం గమనార్హం. 30.06.2021 నుంచి 23.03.2023 తేదీల మధ్యన అనుమతులేవీ లేకుండానే అడ్డగోలుగా తెలంగాణా సర్కార్ సీతమ్మసాగర్ బరేజ్ పనులు చేపట్టి, పర్యావరణానికి కీడు చేసిందని, మొత్తం 632 రోజుల పాటు ఈ ఉల్లంఘన(వయలేషన్) జరిగిందని కమిటీ ప్రకటించింది. ఎన్‌జిటి నిబంధనల ప్రకారం మొత్తం ప్రాజెక్ట్ అంచనాలో 1.5శాతాన్ని పెనాలిటీగా విధించాల్సి ఉన్నందున, దీని కాస్టాఫ్ఎస్టిమేషన్ రూ.3481.9 కోట్లు అయినందున ప్రస్తుత నష్టపరిహారం రూ.53.41 కోట్లుగా వచ్చిందని ధృవీకరించారు.

అంతే కాకుండా 322.98 ఎకరాల అటవీభూమి మళ్ళింపునకు (ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్) కేంద్రప్రభుత్వానికి దరఖాస్తు చేయాలని ఇప్పుడు ఆ కమిటీ తెలంగాణాకి సలహా ఇచ్చింది. అంటే ఇప్పటిదాకా కనీసం అటవీ భూములకు సంబంధించి దరఖాస్తే చేయలేదా? ఇదే ప్రశ్న అందరిలో ఉత్పన్నమవుతున్నది. ఎ.శ్రీనివాసరెడ్డి-సిఇ ఇరిగేషన్ వారు 11.01.2022 తేదీనాడే 13 ప్యాచెస్‌కి సంబంధించి (డిజిపిఎస్ డాటా) 315.53 ఎకరాల అటవీభూముల మళ్ళింపు ప్రాసెస్‌కోరుతూ టిఎస్ ప్రిన్సిపల్ ఛీఫ్ సెక్రటరీకి లేఖ రాశారు.

అప్పటినుంచీ ఈ ప్రయత్నం ఏమేరకు సఫలమైందో, ఎక్కడ ఆగిందో కూడా అగమ్యగోచరం. పైగా తాజా పర్యవసానంలో పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ నియమించిన ఇద్దరు సభ్యుల కమిటీయేమో 322.98 ఎకరాల అటవీభూముల మళ్ళింపు ప్రక్రియకు అనుమతి తీసుకోమంటుంది.

11.01.2022 నాటి సీఈ శ్రీనివాసరెడ్డి లేఖలోనేమో ఆయన 13 ప్యాచెస్‌లో కేవలం 315.53 ఎకరాలే అని చెబుతారు. ఈ తేడాలేమిటో కూడా ఇరిగేషన్ వారు సరిచూసుకోవాల్సి ఉంటుంది.

# అమ్మతోడు.. అధ్యక్షుడే డబ్బులు అడిగాడు..!

**అంతా మా ఇష్టమే.....**

**ఇందిరమ్మ ఇల్లు కావాలి అంటే రూ.50వేలు ఇవ్వాల్సిందే!....**

**అధికార అహంకారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల్లో వసూలు చేసినట్టు బహిరంగ ఆరోపణలు....**

**అధికార పార్టీ అధ్యక్షుడు విలాకంలో ఘటన**

**ఎమ్మెల్యేకు చెడు పేరు తెస్తున్న అధ్యక్షుడు?**

**అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**



చంద్రుగొండ, ప్రభాతవార్త

రాష్టంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద నుండి కాంగ్రెస్ నాయకులు బలవంతపు వసూళ్లు చేసిన ఘటన చంద్రుగొండ మండలం గుర్రాయి గూడెం గ్రామంలో గురువారం వెలుగులోనికి వచ్చింది. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం గుర్రాయి గూడెం గ్రామానికి చెందిన పలువురు ఇందిరమ్మ ఇళ్ల లభ్యదారులు గ్రామపంచాయతీ లో గ్రామం ప్రత్యేక అధికారి ముందే నిరసన తెలిపినారు గ్రామంలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు ఉండాలి అంటే అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు లక్షలలో బలవంతపు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు గ్రామంలోని 18 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా లబ్బేదారులను ఇండ్లను పరిశీలించే అందుకు వచ్చిన గ్రామ ప్రత్యేక అధికారి గ్రామంలో ఇండ్లను పరిశీలిస్తున్న క్రమంలో అధికార పార్టీ నాయకుల అనుచరులు గ్రామస్తుల మధ్య వాగివాదం చోటుచేసుకుంది ప్రత్యేక అధికారి సాక్షి గా అధికార పార్టీ మండల అధ్యక్షుడు అనుచరుడు అదే గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు బహిరంగంగానే అంతా మా ఇష్టమే మీరేంటి మాకు చెప్పేది మేము చెప్పిన వాళ్లకే ఇండ్లు వస్తాయి. అధికారు లైన సరే మేము చెప్పిన పేర్లనే ఎంపిక చేయాలంటూ బహిరంగ గా అనడంతో ఆశ్చర్యపోయిన అధికారి అక్కడి నుండి వెనిదిరిగాడు దీంతో ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఘర్షణ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడ చేరుకొని నిరసన కారులను సముదా యించి పంపించారు ఈ సందర్భంగా పలువురు మహి ళలు ప్రభాతవార్త ముందు తమ గోడును వెల్లబో సుకున్నారు ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ నాయకులు బెదిరించి బలవంతపు వసూలు చేస్తున్నారని ఆరోపించారు ఒక్కో ఇంటికి 50 వేల నుండి 60000 రూపాయలు ఇవ్వాల్సిందే అంటూ డిమాండ్ చేస్తున్నారని తెలిపారు లేనియెడల మీ పేర్లను జాబితాల నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని అన్నారు అర్హులైన మా పేర్లను తొలగించి అనర్హులు వద్ద నుండి డబ్బులు తీసుకుని వారి పేర్లను పంపించారని ఆరోపించారు ఇప్పటికే కొందరు వద్ద నుండి రెండు నుండి నాలుగు లక్షల వరకు వసూళ్లు చేసినారు .మేము డబ్బులు ఇవ్వలేదని మా పేర్లను తొలగించారని ఆవేదన వ్యక్తం చేసినారు ఇందిరమ్మ ఇల్లు పై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి ఇండ్ల నివ్వాలని వారు కోరినారు.

**అక్రమ వసూళ్లు పై ప్రభాతవార్త ఆరా తీయగా.....**

గ్రామంలోనే మొత్తం 18 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ వారు లబ్బిదారుల వద్ద నుండి డబ్బులు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం మధ్యవర్తుల ద్వారా ఇప్పటికే పలువురు నుండి వసూలు చేసిన లక్ష నుండి రెండు లక్షల వరకు డబ్బులు ఉంచినట్లు.అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అందరం ముందే తెలపడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది తాను 50 వేలు ఇచ్చాను అందుకే నా పేరు వచ్చిందంటూ తెలపడంతో అసలు విషయం వెలుగులోనికి వచ్చింది మీకు ఇల్లు కావాలంటే మీరు కూడా నాలా డబ్బులు ఇవ్వాల్సిందే అని అక్కడి నుండి వెళ్లిపోవడంతో అప్పటికే ఒకరికి తెలియకుండా మరొకరిని డబ్బులు అడుగుచు ఒకరు పేరును మరొకరికి తెలుపుచూ కావాలి అంటే ఫలానా వ్యక్తిని అడగండి అంటూ గ్రామంలో గ్రౌండ్ వర్క్ చేస్తూ అక్రమ వసూలు చేస్తున్న ఘటన. అధికార పార్టీ మండల అధ్యక్షుడు ఇలా కం లో అది కూడా అతని ఆధ్వర్యంలోనే జరగటం ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చి పెడుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొందరు అధ్యక్షుడుపై గురువుగా ఉన్నారు అలాంటి వారిపై పార్టీ చర్యలు తీసుకోకపోతే మండలంలో మరికొన్ని ఇలాంటి ఘటనలే జరుగుతాయి అంటూ ఆ పార్టీ నాయకులు తెలపడం గమనహార్ధం ఇప్పటికే అక్రమ వసూల్లో విషయం ఎమ్మెల్యే కు ఆడియో రికార్డులతో పాటు వీడియో వాయిస్ లు చేరినట్లు సమాచారం ఇదే కాకుండా మండలంలో మరికొన్ని గ్రామాలలో కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం మరి ముఖ్యంగా మండల కేంద్రంలోని అక్రమ వస్తువులు మొదలుపెట్టినట్లు విశ్వాసనీయ సమాచారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలం పై ప్రత్యేక దృష్టి సారించకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదు అంటూ పలువురు హెచ్చరిస్తున్నారు.

**అమ్మ తోడయ్యా అధ్యక్షుడు కూడా డబ్బులు అడిగాడు : పసుపులేటి దుర్గమ్మ**



అమ్మ తోడయ్యా అధ్యక్షుడు కూడా డబ్బులు ఇవ్వాల్సిందే అని అడిగాడయ్యా మా గ్రామంలోని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వచ్చి మీ అమ్మాయికి ఇందిరమ్మ ఇల్లు కావాలి అంటే 50 నుండి 60 వేల రూపాయలు ఇవ్వాల్సిందే లేకపోతే వేరే వాళ్ళకి ఇస్తామంటూ బెదిరిస్తున్నాడు అంత డబ్బు మా అమ్మాయి వద్ద లేదు పిల్లల పోషణకై ఖమ్మంలో పచ్చల వ్యాపారం చేసుకుంటుంది ఆమె దగ్గర అంత డబ్బు లేదు అనడంతో చేసేదేం లేదు ఇస్తేనే లేకపోతే లేదు అంటే చేసేదేమీ లేక సరై నయ అందరూ ఇస్తే మేము కూడా ఇస్తాము అన్నాను తర్వాత మా గ్రామానికి చెందిన గోవిందరెడ్డి వచ్చి ఇల్లు వచ్చిందటగా అమ్మ అంటే వచ్చిందయ్యా కానీ 50,000 వేల రూపాయలు అడుగుచున్నారు అని చెప్తే అవునమ్మా 50,000 ఎవరైనా ఇవ్వాల్సిందే మీరే కాదు అందరూ ఇస్తున్నారు మీరు కూడా ఇవ్వాల్సిందే అన్నాడు అంటూ దుర్గమ్మ తెలిపింది ..

**అంతా మా ఇష్టమే మేము చెప్పిన వాళ్ళకి ఇల్లు వస్తుంది : పాయం మాధవి**



ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అసలైన అర్హులు ఎస్టీలను వదిలి అగ్రకులాలలో ఉన్న అలహారువులకు లక్షలలో డబ్బులు తీసుకుని ఇస్తున్నారు అని అడిగితే అవును డబ్బులు తీసుకుని ఇచ్చాము అంతా మా ఇష్టం మేము చెప్పిన వాళ్ళకి ఇల్లు వస్తుంది మీరేంటి మాకు చెప్పేది అంతా మా ఇష్టమే ఇది మా ప్రభుత్వం మేము చెప్పిన విధంగానే అధికారులు పేర్లను ఎంపీపీ చేస్తారు మీరు ఏం చేస్తారో చేసుకోండి అన్నాడని కన్నీటి పరంతమైనారు ఎమ్మెల్యే మాకు న్యాయం చేయాలని కోరినారు ఇదే విషయంపై మండల అధ్యక్షుడు వివరణ కోరే అందుకు ఫోన్లో సంప్రదించగా తను ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

# అంగన్వాడి కేంద్రాలకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలి

## - కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు మండుటెండలో ధర్నా అనంతరం కలెక్టర్ సిసి గారికి ఐసీడీఎస్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ ప్రైమరీ పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ మే నెల మొత్తం సెలవులు ఇచ్చి అతి చిన్న పిల్లలైనా వాడి కేంద్రాలకు ఇవ్వకపోవడం సరైనది కాదని పెద్ద పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాలకు ఎలా వస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బొగ్గు గనుల ప్రాంతం విపరీతమైనటువంటి ఎండలు ఇప్పటికే 43డిగ్రీలకు పైగా ఎండలు కొడుతున్న పరిస్థితి ఉంది పైగా అంగన్వాడీ కేంద్రాల్లో కరెంటు లేదు ఫ్యాన్లు లేవు సరైన సౌకర్యలు అంగన్వాడీ కేంద్రాలు లేవు సరైనటువంటి మౌలిక వసతులు లేకుండా అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చేది యెట్లా అని ఆపేదెట్లాని అంగన్వాడీలు ఆందోళన చెందుతున్నారనీ అన్నారు ఎండల తీవ్రత వల్ల. పిల్లలకు ఏమైనా జరిగితే ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు .తక్షణమే ప్రభుత్వం మే నెల మొత్తం టి హెచ్ ఆర్ ఇచ్చి టీచర్స్ హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇప్పటికే మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని కమిషనర్ గారికి మంత్రి సీతక్క గారికి వినతి పత్రాలు ఇచ్చామని వారు స్పందించకపోవడంతో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ లో ముందు ధర్నా కార్యక్రమం చేపట్టామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే మే నెల మొత్తం టీచర్ హెల్పర్ ఒకేసారి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి రాష్ట్ర కమిటీ సభ్యులు విజయశీల అంగన్వాడి జిల్లా ఆఫీస్ బేరర్స్ కళావతి రాధా కుమారి మరియా రాజ్యలక్ష్మీ, హేమలత కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి జైలుశిక్ష

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు జడ్జి వి.శివనాయక్ గురువారం చెక్కు కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.6,50,000/ జరిమానా విధించారు. బుర్గంపహాడ్‌కు చెందిన ఆకుల లక్ష్మి నారాయణ రెడ్డి వద్ద కేటీపీఎస్ పాల్వంచకు చెందిన సీనియర్ ఇంజినీర్ సరిగొమ్ముల యుగపతి చెక్ హామీగా పెట్టి రూ. 6,50,000లు అప్పు తీసుకోగా... ఆ చెక్ బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయింది. సదరు ఆకుల లక్ష్మీ నారాయణ రెడ్డి కోర్టులోఅతని తరపు లాయరు ద్వారా కేసు వేయగా, సదరుకోర్టులో వాదపవాదములు అనంతరం ముద్దాయి సరిగొమ్ముల యుగపతికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ. 6,50,000ల నష్టపరిహారం విధించారు. ఫిర్యాదుదారుడు తరుపున ప్రముఖ న్యాయవాది ముత్యాల కిషోర్ కేసు వాదించారు. ఉగ్రవాద దాడిని ఖండించిన బీజేపీ భద్రాచలం పట్టణ కమిటీ..భద్రాచల పట్టణ భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, కాశ్మీర్‌లో టెర్రరిస్టుల జరిపిన ఉగ్రదాడిని ఖండిస్తూ అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ దాడిలో 27 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రామ్మోహనరావు, ముక్కెర కోటేశ్వరి, బోడ సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు మునిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, లక్ష్మణ్, ఘట్టం శ్రీహరి, ఉపేందర్, చెల్లుబోయిన వెంకన్న, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, తలసాని శ్రీనివాస్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడు పై దాడి ఘటన లో ఏడుగురిపై కేసు నమోదు

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

బిజెపి మండల అధ్యక్షుడు పై దాడి చేసిన వారిపై కేసు నమోదైన ఘటన గురువారం చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధించి బూర్గం పహాడ్ ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకలగూడెం గ్రామం లోని సీతారామ ప్రాజెక్ట్ కాల్వ వద్ద బుధవారం రాత్రి 11 గంటల సమయంలో అక్రమం గా గోవులను తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు పిర్యాది కొడుకు బీరక సాయి శ్రీను తన మోటార్ సైకిల్ పై గునపాటి వెంకట్ రెడ్డి అను వ్యక్తి తో కలసి జింకలగూడెం వెళ్లి అక్కడ పశువుల అక్రమ రవాణా చేయు వారి తో పశువుల అక్రమ రవాణా చట్ట విరుద్ధం, మూగ జీవాల ప్రాణాలు ఎందుకు తీస్తున్నారు , ఇలాంటి చట్ట విరుద్ధ పనులు చేయవద్దని మందలించి , పశువుల అక్రమ రవాణా ను ఆపుటకు ప్రయత్నించిన విషయం లో జింకలగూడెం గ్రామానికి చెందిన లక్కు, ఇస్మాయిల్ ,నాగుల్ మీరా ,చాంద్ బీ , హుస్సేన్ , నాగుల్ మీరా (కాలా) ఎండి మోహి లు విచక్షణారహితం గా పిర్యాది కొడుకు పై తనతో వెళ్లిన గునపాటి వెంకట్ రెడ్డి లపై దాడి చేసి , కర్రలతో ఇష్టం వచ్చినట్లు కొట్టి , చంపుతామని బెదిరించినారని , ఈ దాడి లో పిర్యాది కుమారుడు బీరక సాయి శ్రీను ఎడమచెయ్యి విరిగినదని, ఒంటి పై పలుచోట్ల దెబ్బలు తగిలినవని తెలిపారు. దాడిని ఆపుటకు వచ్చిన అదే గ్రామానికి చెందినా రహీం అను వ్యక్తి పై కూడా దాడి చేసి, బెదిరించినారని పిర్యాదిరాలు బీరక వెంకటరమణ ఇచ్చిన దరఖాస్తు మేరకు బూర్గంపహాడ్ ఎస్సై రాజేష్ 7 గురు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంజయ్‌సింగ్వి మృతి కార్మికవర్గానికి తీరని లోటు

## -టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.రామదాస్



**నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్తః**

టియుసిఐ ఆల్ ఇండియా జాతీయ కార్యదర్శి సంజయ్‌సింగ్వి ఆకస్మిక మృతి దేశ కార్మికవర్గానికి తీరని లోటని టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ వెల్లడించారు. టియుసిఐ ఆల్ ఇండియా జాతీయ కార్యదర్శి సంజయ్‌సింగ్వి ఆకస్మిక మృతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో సంజయ్‌సింగ్వి చిత్రపటం వద్ద కార్మికులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితకాలం నిబద్ధతతో పని చేసిన గొప్ప నాయకుడు సంజయ్‌సింగ్వి అని ఆయన కొనియాడారు. సంజయ్‌సింగ్వి ఆశయాల సాధన కోసం కార్మికవర్గం వారసులుగా పని చేయడమే మనమిచ్చే నిజమైన నివాళులులని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ కార్మిక సంఘం నాయకులు కొండపల్లి జార్జి, పగిడికత్తుల శ్రీను, ఎస్‌కే.అక్బర్, అనూష, సూరమ్మ, అమరావతి, ఉదయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజల సమైక్యతను దెబ్బతీయలేరు : అఫ్జల్ పఠాన్

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని సీనియర్ జర్నలిస్ట్ అఫ్జల్ పఠాన్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఆయన "ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు" అని స్పష్టం చేశారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన నయీం ఖురేషి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**



కాశ్మీర్లోని పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఇది కేంద్ర ప్రభుత్వం ఒక వైఫల్యం అని గతంలో ఆర్టికల్ 370 మరియు నోట్ల రద్దీతో ఉగ్రవాదము అణచివేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇంటిలియన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని స్విట్జర్లాండ్ గా పిలువబడే పహల్గాం పర్యాటక కేంద్రాన్ని వేలాదిమంది పర్యాటకులు వస్తారని తెలిసిన కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని నయీం ఖురేషి వ్యక్తం చేశారు. అనంతరం నయం ఖురేషి మాట్లాడుతూ ఈ తీవ్రవాద దుర్ఘటనలో మరణించిన 28 మంది కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ గాయపడిన 17 మంది త్వరగా కోలుకోవాలని అల్లాను ప్రార్థిస్తూ ఈ దాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలని ఉగ్రవాదాన్ని అణిచివేయాలన నయీమ్ ఖురేషి తన ఆవేదన వ్యక్తం చేశారు.

# పహల్గామ్ మృతుల కుటుంబాలకు పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో నివాళి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**




పహల్గామ్ పర్యటనలో వున్న ప్రజలపై ఉగ్రవాదులు పోలీస్ డ్రెస్‌లలో వచ్చి నిమిషాల వ్యవదిలోనే 27 మందిని అతి దారుణంగా తుపాకులతో కాల్చి చంపేసి పారిపోయారు. ఇందులో ఎక్కువ శాంతం హిందువులు, ఒకరిద్దరు క్రైస్తవులు ఉన్నారు. మరణించిన కుటుంబాలను భారత ప్రభుత్వం ఆదుకోవాలని (వారికీ ఎక్స్‌గ్రెషియా ప్రకటించాలని), ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవలని బద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. భారత దేశం ఉగ్రవాదరహిత దేశంగా మరియు హిందూ , ముస్లిం , క్రిస్టియన్ అందరు సుఖ సంతోషాలతో, దేశం లో శాంతి సమాధానం వర్ధిల్లాలి అని మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతుల కుటుంబాలను దేవుడు ఆదరించాలని ప్రార్థిస్తూ కొత్తగూడెం టౌన్ ఫెలోషిప్ నుండి ప్రెసిడెంట్ పాస్టర్. సమూయేల్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. విజయ్ కుమార్, సెక్రటరీ పాస్టర్ నాని మోజెస్, ట్రెజరర్ పాస్టర్ జెర్మీయా, సీనియర్ సేవకులు పాస్టర్. జు సమూయేల్, పాస్టర్. నెహెమ్యా, పాస్టర్. వేణు గోపాల్, పాస్టర్. తిమోతి, సహోదరి సహోదరులు కలిసి ప్రార్థించి సంఘీభావం తెలపడం జరిగింది.

# డీవైజీఎం తల్లి మృతికి ఎస్సీ,ఎస్టీ నాయకుల సంతాపం

**కొత్తగూడెం, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**



సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ లైజన్ సెల్ ఇంచార్జిగా పనిచేస్తున్న డీవైజీఎం అజయ్‌కుమార్ తల్లి సరోజిని గురువారం మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్లలో ఉన్న వారి నివాసానికి సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీవైజీఎంను పరామర్శించారు. నాయకులు ఆంతోటి నాగేశ్వరరావు, బందెల విజేందర్, చెరిపల్లి నాగరాజు, ఫణీందర్, రమేష్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# పెహల్గామ్ మృతులకు కొవ్వొత్తులతో నివాళి

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**

కాశ్మీర్ అందాలు తిలకిద్దామని వచ్చిన నిస్సాయులైన హిందువుల పర్యాటకుల మీద ఉగ్రవాదులు రాక్షసంగా బీభత్సంగా మరణకాండ సృష్టించి కాల్పులు జరిపిన ఘటనలో 27 మంది అమరులయ్యారు వారి ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తులతో నివాళులర్పించి ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ వర్తక సంఘం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శాస్త్రి బొమ్మ దగ్గర నుండి మున్సిపాలిటీ ఆఫీస్ రోడ్డు, గణేష్ సాయి కన్వెన్షన్ హాల్ మీదుగా సబ్ స్టేషన్ నుండి నటరాజ్ సెంటర్ నుంచి మళ్లీ శాస్త్రి బొమ్మ వద్దకు ర్యాలీ తీయడం జరిగింది అమరవీరుల ఆత్మ శాంతి కోసం ఈ కార్యక్రమంలో పాల్వంచ కన్వీనర్ చలవాది ప్రకాష్, పెండ్యాల రోజా లక్ష్మి సంఖ రామ సంక సర్వేశ్, ధారా శంకర్, దారా మాధవి, ప్రసన్న లక్ష్మి పసుమర్తి పద్మ వంకధార ఇందిరా, దీప్తి, పెండ్యాల సతీష్ , మంజుల, బచ్చు శ్రీనివాస్ రాజు, నాగమళ్ళ కోటి, పాల్గొన్నారు.

# జిల్లాలో ఇద్దరు పోలీసు అధికారుల బదిలీలు

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 24 – ప్రభాతవార్త:**

మల్టీజోన్ 1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీసు అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం డీఎస్పీ1లో పనిచేస్తున్న మడిపల్లి నాగరాజును భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం సీసీఎస్1లో ఉన్న పింగిలి నాగరాజును అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై నియమించారు.

# సీనియర్ రాజకీయ కురువృద్ధుడు మృతి

**-చరవాణిలో కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపిన మంత్రి తుమ్మల**
**-పార్టీలకు అతీతంగా నివాళులు అర్పించిన నాయకులు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని రాజకీయ కురువృద్ధుడు, సీనియర్ నాయకుడు ములకపాడు గ్రామానికి చెందిన మద్దుకూరి వెంకట్‌రావు(70) గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు.



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ఆనాటి ప్రముఖ నాయకుల పరిచయాలతో చురుగ్గా రాజకీయాల్లో పనిచేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత ఆప్తుడుగా, అనుచరుడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. కాలక్రమేనా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో మద్దుకూరి వెంకట్‌రావు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరి సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల అనారోగ్యానికి చికిత్సలు పొందుతూ మృతిచెందాడు. మద్దుకూరి వెంకట్‌రావు మృతి వార్త మంత్రి తుమ్మల దృష్టికి వెళ్ళగా చరవాణి ద్వారా వెంకట్‌రావు కుటుంబసభ్యులకు మంత్రి తుమ్మల సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అదేవిధంగా పలువురు నాయకులు పార్థివదేహాన్ని సందర్శించి తమ నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూజారి సూర్య చంద్రరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధి ప్రవీణ్, మాజి సర్పంచ్ వర్షా శివ రామకృష్ణ, మాజి ఉప సర్పంచ్ బోరం మనేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు శ్రీనివాస చారి, మాజి ఉప సర్పంచ్ జంపన్న, నాయకులు కుర్సాం పాపారావు,నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ, కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా, పార్టీ నాయకులు తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, యూత్ కమిటీ మండల కార్యదర్శి లంక శివ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న జరిగే ఆల్‌పెన్షనర్స్ ధర్నాను జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 29వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ ముందు జరిగే ఆల్ పెన్షనర్స్ ధర్నా జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తిలు ఒక ప్రకటనలో కోరారు. భద్రాచలం డివిజన్ నుండి వీలైనంత ఎక్కువ మంది పెన్షనర్లు ధర్నాలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, సంఘ ఉపాధ్యక్షుడు ఎస్.రాజబాబు, కార్యదర్శులు డి. శివప్రసాద్, మురళీకృష్ణ, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పంపన సత్యనారాయణ, నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, ఎస్.ఐలయ్య, సుధాకర్ రెడ్డి, అక్కయ్య, ఒక్క రాంబాబు, వి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ల అమలును అడ్డుకునేందుకే మే 20న సార్వత్రిక సమ్మె

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మిక హక్కు లకు ఉరితాళ్ళువంటివని వాటి అమలును అడ్డుకునేందుకే మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఈ సమ్మెను అన్ని రంగాలలో విజయవంతం చేయాలని సిఐటియు జిల్లాఅధ్యక్షుడు కె.బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. సిఐటియు కార్యాలయంలో సిఐటియుపట్టణ11వ మహాసభ గురువారం జరిగింది. మహాసభలోబ్రహ్మాచారి మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేబర్ కోడుల అమలు ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం బలహీనపరుస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలలో కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక అంశాలను నూతనంగా తెచ్చిన లేబర్ కోడుల్లో కేంద్ర ప్రభుత్వం తొలగించిందని పేర్కొన్నారు. శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం, యాజమాన్యాలకు లాభాలు సమకూర్చి పెట్టడం, కార్మిక హక్కులను బలహీనపరచటమే లేబర్ కోడుల సారాంశంగా ఉందని కార్మిక సంఘాల నేతలు విమర్శించారు. గ్రామ గ్రామాన సమ్మె ప్రచారం విస్తృతంగా చేయాలని మహాసభ నిర్ణయించిందని అన్నారు. సిఐటియు నాయకుడు బండారు శరత్ బాబు, మీడియం సావిత్రి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ నాయకులు గడ్డం స్వామి, సంతోష్, అప్పారి రాము, ప్రతాప్,ఎం.వి.ఎస్.ఎస్.నారాయణ, రత్నం, గుమ్మడి నాగరాజు, రమాదేవి, రమణ, జాకీ, వేణు, చంటి, శ్రీను, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి రండి

**-బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు అధ్యక్షతన గురువారం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన పార్టీ భద్రాచలం నియజకవర్గ నాయకుడు మానే రామకృష మాట్లాడుతూ ... ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ 25 వసంతాల రజతోత్సవ మహావేడుక కు మండలంనుడి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ తెలంగాణా ప్రజల యొక్క ఆత్మగౌరవాన్ని చాటే విధంగా కనీవినీ ఎరుగని రీతిలో జరప తలపెట్టారని, పార్టీ ఆవిర్భావం నాటినుండి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ అనేక పోరాటాలు చేసి దేశంలోని అన్ని పార్టీలను మెప్పించి చివరకు కేంద్ర ప్రభుత్వం మెడలు వొంచి తెలంగాణ ను సాధించి పార్టీగా చిరస్థాయిలో నిలిచి పోతుందని పేర్కొన్నారు. వొచ్చిన తెలంగాణని కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణా ప్రభుత్వం అని, అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్నివర్గాలను అభివృద్ధి చెందే విధంగా దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణాను అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అనంతరం పార్టీ ఆవిర్భావ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ నియోజకర్గ సీనియర్ నాయకులు సాగి శ్రీనివాసరాజు, దుమ్ముగూడెం పీఏసీఎస్ డైరెక్టర్ కాలవ పూర్ణయ్య, పార్టీ నాయకులు తునికి కామేష్. కొత్తూరు సీతారామారావు, జోగా బుజ్జి, దామెర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, సోయం నర్సింహారావు, నోముల రామిరెడ్డి, యూత్ కమిటి కన్వినర్, కో కన్వీనర్లు లంక శివ, వాగే కిట్టు, జంగిటి రాము, పాంద్రా రాము తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

**-ఎల్ హెచ్ పి ఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిబాయ్**



కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాత వార్త: లంబాడీల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎల్ హెచ్ పి ఎస్ మహిళా విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిబాయ్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం జోగ్గూడెంలో గురువారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను లంబాడీలకు అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మహిళా విభాగం అధ్యక్షురా లుగా తానే కొనసాగుతున్న ట్లు స్పష్టం చేశారు.నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి కి చెందిన కొంత మంది వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అని చెప్పుకుం టూ స్టేటస్ లూ,విస్టింగ్ కార్డు, లెటర్ ప్యాడ్ ప్రింట్ చేసుకొని తిరుగుతున్నారని అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాల ని కోరారు.మరలా ఇలాంటివే పునరావృతం అయితే వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.ఈ సమావేశంలో మహిళలు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రవాది దాడిపై బీజేపీ నిరసన

చర్ల, ప్రభాతవార్త : జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గమ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన అమానుష ఘటనపై చర్ల భారతీయ జనతా పార్టీ మండల ఖండిస్తూ నిరసన తెలిపారు. గురువారం మండల అధ్యక్షులు. నూప రమేష్. అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరు రమణ మాట్లాడుతూ .. ఉగ్రవాదులు చేసిన కిరాతక హత్యలు దేశ హృదయాన్ని కలచివేసిన సంఘటన అని, మతాన్ని నిర్ధారించుకునే పేరుతో 28 మంది హిందువులను అవమానించి, క్రూరంగా హత్య చేసిన ఈ దారుణ ఘటన మానవత్వానికే మచ్చ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహి, సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, బంధ మధు, విశ్వనాథం, ముత్తారపు శ్రీనివాస చారి, ఇర్ఫా సుబ్బారావు, కుప్ప మాధవరావు, కొప్పవరపు విజయ్ కుమార్, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిబాధితులకు ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: దుమ్ముగూడెం మండలంలోని పిరాయిగూడెం గ్రామంలో ఇటీవల విద్యుత్‌ఘాతానికి గురై అగ్నిప్రమాదానికి ఆహుతి అయిన 5 ఇండ్ల బాధితులకు ఆదివాసీ మహళా చైతన్య శక్తి భద్రాచలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనసూయ, అరుణ సేకరించిన రూ.12వేల విరాళం, 25 కేజీల బియ్యం, వంట పాత్రలు, గిన్నెలు, చీరలను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎస్.ఆశాలత, పూసం సౌందర్య వేణి, అపక సుశీల, కే సాయమ్మ, వాగే రాజేశ్వరి, దేవరాజ్,కోరం మురళి, అగ్ని ప్రమాదం బాధితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాత వార్త: రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబా టు ధర కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూక్యా శివనాయ క్ డిమాండ్ చేశారు.సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు కామేపల్లి లో గురువారం అందజేశారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు లభించక పోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని భూక్య శివ నాయక్ వివరించారు.ఈ కార్యక్రమంలో జర్పుల రామ్ సింగ్ నాయక్, రైతులు పాల్గొ న్నారు.

